ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
5
విశాఖపట్నం
జిల్లా వార్తలు
సోమవారం 17 మార్చి 2025



నకిలీ డీలర్లదే హవా!

- వెబ్‌సైట్‌లో చాలామంది డీలర్ల ఫొటోలే లేవు
- బినామీ ఆధార్ నంబరుతో బయోమెట్రిక్
- జిల్లా పౌరసరఫరాల కార్యాలయం కేంద్రంగా గోల్‌మాల్
- వన్‌టౌన్ ఏరియాలో కార్పొరేటర్‌కు రేషన్ డిపో



జిల్లా పౌరసరఫరాల అధికారి కార్యాలయం

విశాఖపట్నం/గాజువాక/ఆరిలోవ, మార్చి 16 (ఆంధ్రజ్యోతి):

నగరంలో నకిలీ డీలర్ల హవా కొనసాగుతోంది. ఏళ్లుగా వారే డిపోలను నడుపుతుండడంతో కార్యాలయంలోని అధికారులు, సిబ్బంది వారితో కుమ్మక్కయ్యారనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఒరిజినల్ డీలరు పేరుకు నకిలీ డీలరు ఆధార్ నంబరును అనుసంధానం చేసి డిపోలు నిర్వహిస్తున్నారు.

పౌరసరఫరాల శాఖ నిర్వహించే 'ఏఈపీడీఎస్.ఏపీ. జీవోవీ.ఇన్' వెబ్‌సైట్‌లో ప్రతి రేషన్ డిపో వివరాలుంటాయి. డీలరు పేరు, నామినీ పేరు (ఫొటోలతో సహా), బియ్యం పంపిణీచేసే డివైస్ నంబరు, ఏండీయూ ఐడీ అతని పేరు, మొబైల్ నంబరు అప్‌లోడ్ చేస్తారు. అయితే నగరంలో పలు రేషన్ డిపోల డీలరు, నామినీ ఫొటోలు కనిపించడంలేదు. నకిలీ డీలర్లు నిర్వహించే డిపోలకు ఒరిజినల్ డీలరు/నామినీ ఫొటోలు ఉంచడంలేదు. కొన్ని డిపోల్లో ఒరిజినల్ డీలరుకు బదులు మరొకరి ఫొటో ఉంది. ఉదాహరణకు వన్‌టౌన్ నంబరు 0386233 డిపో డీలరు పేరు

... మిగతా 6వ పేజీలో

సీతాకోక చిలుకల కనువిందు

విశాఖపట్నం, మార్చి 16 (ఆంధ్రజ్యోతి):

ప్రకృతిలో అందమైన ప్రాణి సీతాకోక చిలుక. వివిధ రకాల వర్ణాలతో గుంపులుగా అవి చేసే సందడి కనుల విందు గొలుపుతుంది. తూర్పు కనుమల పరిధిలో ఎక్కువగా సందడిచేసే సీతాకోక చిలుకల్లో ఉమ్మడి విశాఖ జిల్లా పరిధిలో 190 జాతులున్నాయని, ఇవి మొత్తం ఆరు కుటుంబాలకు చెందినవని నగరానికి చెందిన పరిశోధకుడు శరగడం అప్పన్న గుర్తించారు. జిల్లాలోని అనేక ప్రాంతాల్లో సుమారు పదేళ్లపాటు సుదీర్ఘంగా పర్యటించి సీతాకోకచిలుకలపై చేసిన అధ్యయనంతో ఇటీవల పరిశోధన పత్రం సమర్పించారు.

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 190 రకాలు

- వన్యప్రాణి రక్షణ చట్టం పరిధిలో 27 జాతులు
- ఐసీయూఎన్ గుర్తించినవి తొమ్మిది
- మనుగడపై వాతావరణ మార్పుల ప్రభావం
- అంతరించిపోయే దశలో కొన్ని జాతులు
- పదేళ్లపాటు అధ్యయనం చేసిన నగర వాసి అప్పన్న



కామన్ జోకర్

భారత ప్రభుత్వం 1972లో రూపొందించిన వన్యప్రాణి రక్షణ చట్టం పరిధిలో 27 రకాల సీతాకోక చిలుకలుండగా, మరో తొమ్మిది ఇంటర్నేషనల్ యూనియన్ ఫర్ కన్జర్వేషన్ ఆఫ్ నేచర్ (ఐయూసీఎన్) గుర్తించిన జాబితాలో ఉన్నాయి. మరొకటి కామన్ బర్డ్‌వింగ్ సైట్స్ అనుబంధం-2లో చేర్చారు. శరగడం అప్పన్న బీఎస్సీ చదువుకునే 2011-14 మధ్య కాలంలో జంతు ప్రదర్శనశాల సీతాకోక చిలుకల పార్కులో పనిచేసే అవకాశం లభించింది. ఆ తరువాత పీజీలో చేరినా జూలో ఐదేళ్లపాటు సీతాకోక చిలుకల పార్కులో పనిచేయడంతో వాటితో ఏర్పడిన అనుబంధం పరిశోధనకు పురిగొల్పింది. ఫొటోగ్రఫీ చేస్తే డాక్యుమెంటరీకి ఉపయోగపడుతుందని భావించిన ఆయన ఏయూలో ఫొటోగ్రఫీ డిప్లమో చేసిన తరువాత 2017 నుంచి సీతాకోక చిలుకలపై అధ్యయనం ప్రారంభించారు. ఈ క్రమంలో నగరాన్ని ఆనుకుని ఉన్న కైలాసగిరి, కంబాలకొండ, సింహాచలం కొండ, ఇంకా చెట్లు, పొదలు ఉండే



బ్లూ క్రో



కామన్ పియ్‌రొట్



పారిస్ పికాక్

ప్రాంతాల్లో పర్యటించారు. ఆ తరువాత ఉమ్మడి జిల్లా పరిధిలోని దేవరాపల్లి, అరకులోయ, పాడేరు, చింతపల్లి, సీలేరు, జి.మాడుగుల, సప్పర్ల, లంబసింగి, వంట్లమామిడి, ఏజెన్సీకి ఆనుకుని ఉన్న మరిన్ని ప్రాంతాల్లో పర్యటించి సీతాకోకచిలుకల ఆవాసాలను దగ్గరగా పరిశీలించి వాటి సంతతి, జీవన విధానం, జాతుల వివరాలు సేకరించారు.



శరగడం అప్పన్న

ఆరు కుటుంబాలే...

ఉమ్మడి విశాఖ జిల్లాలో కేవలం ఆరు కుటుంబాలకు చెందిన 190 రకాల సీతాకోకచిలుకలు ఉన్నట్టు తన పరిశోధనలో అప్పన్న గుర్తించారు. వాటిలో 'నియంఫ్' కుటుంబానికి చెందిన సీతాకోక చిలుకలే ఎక్కువ. తరువాత 'లైకేనిడే', 'హెస్పెరిడే' (స్కిప్పర్), 'పైరిడైన్', 'పాపిలియోనిడే', 'రియోడినిడే' కుటుంబాలున్నాయి. ఇంటర్నేషనల్ యూనియన్ ఫర్ కన్జర్వేషన్ ఆఫ్ నేచర్ గుర్తించిన తొమ్మిది జాతులలో 'పీల్స్‌పామ్‌ఫ్లై' అనే జాతికి చెందిన సీతాకోకచిలుక అంతరించేపోయే దశలో ఉంది. తూర్పుకనుమలు, పశ్చిమ కనుమల మధ్య సారూప్యత కోసం చేస్తున్న అధ్యయనాల్లో సీతాకోక చిలుకలపై చేసిన పరిశోధన ఒకటిగా పేర్కొంటున్నారు.తూర్పుకనుమల్లో ప్రధానంగా పొరుగునున్న ఒడిశాకు ప్రత్యేకమైన స్థానిక జాతిగా పేర్కొంటున్న 'మార్బెల్డ్ మ్యాప్' ఉనికి అప్పన్న పరిశోధనలో వెల్లడైంది.ఈపరిశోధనలో భూషల వెంకటరమణ, సూరిశెట్టి రవిబాబు భాగస్వాములయ్యారు.

వాతావరణ మార్పుల ప్రభావం

వాతావరణ మార్పులకు గురైన అనేక జాతుల జాబితాలో సీతాకోకచిలుకలు చేరాయి. వృక్షసంపద, సమశీతోష్ణస్థితి పరిస్థితులు వాటి జీవనానికి దోహదపడతాయి. అయితే చెట్లు

... మిగతా 6వ పేజీలో

నేటి నుంచి పది పరీక్షలు

- జిల్లాలో 134 కేంద్రాల్లో నిర్వహణ
- హాజరుకానున్న 29,927 మంది విద్యార్థులు
- 1,472 మంది ఇన్విజిలేటర్లు, ఐదు ఫ్లయింగ్ స్క్వాడ్‌లు
- ఏర్పాట్లు పరిశీలించిన విద్యాశాఖ అధికారులు



గోపాలపట్నం జడ్పీ ఉన్నత పాఠశాలలో పదో తరగతి పరీక్షల ఏర్పాట్లు పరిశీలిస్తున్న రాష్ట్ర పరిశీలకుడు దేవేంద్రరెడ్డి, డీఈవో ప్రేమ్‌కుమార్ తదితరులు

విశాఖపట్నం, మార్చి 16 (ఆంధ్రజ్యోతి):

జిల్లాలో పదోతరగతి పరీక్షలు సోమవారం నుంచి ప్రారంభంకానున్నాయి.ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12.45 గంటల వరకు పరీక్షలు జరుగుతాయి. అరగంట ముందుగానే పరీక్ష హాల్లోకి విద్యార్థులను అనుమతిస్తారు.పరీక్షలు ప్రారంభమైన తొలి రోజు ఉదయం 10 గంటల వరకు అనుమతిస్తారు. రెండో రోజు నుంచి సమయానికి హాజరుకావాల్సి ఉంటుంది. జిల్లాలో మొత్తం 134 కేంద్రాల్లో జరగనున్న పరీక్షలకు 29,927 మంది విద్యార్థులు హాజరుకానున్నారు. వీరిలో రెగ్యులర్ 28,523 మంది, 1,404 మంది ప్రైవేటు విద్యార్థులున్నారు. రెగ్యులర్ విద్యార్థుల్లో బాలురు 15,094 మంది, బాలికలు 13,429 మంది ఉండగా, ఒకేషనల్‌లో 2,124 మంది పరీక్షలు రాయనున్నారు. పరీక్షలకు 1,472 మంది ఇన్విజిలేటర్లను నియమించారు. జిల్లాలో 'ఏ' కేటగిరీ కేంద్రాలు 48, 'బీ' కేటగిరీ 71, 'సీ' కేటగిరీ తొమ్మిది కేంద్రాలున్నాయి. ఆరింటిని సమస్యాత్మక కేంద్రాలుగా గుర్తించి, సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. పరీక్షల నిర్వహణ కోసం ఐదు ఫ్లయింగ్ స్క్వాడ్‌లు ఏర్పాటుచేశారు.

జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో కంట్రోల్‌రూమ్‌ను అందుబాటులోకి తెచ్చారు. పరీక్షలకు సంబంధించి సందేహాలపై విద్యార్థులు, తల్లిదండ్రులు 9248818959 (అసిస్టెంట్ కమిషనర్), 7780453490 (జూనియర్ అసిస్టెంట్), హెల్ప్‌లైన్ 9494372529 నంబర్లకు ఫోన్ చేసి నివృత్తి చేసుకోవాలని విద్యాశాఖ వర్గాలు తెలిపాయి. వేసవి తీవ్ర దృష్ట్యా ప్రతి కేంద్రంలో విద్యుత్ సరఫరాకు అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని ఈపీడీసీఎల్ అధికారులను కలెక్టర్ ఎంఎన్ హరేంధిర ప్రసాద్ ఆదేశించారు. ప్రతి కేంద్రంలో పూర్తిస్థాయిలో ఫర్నిచర్, ఫ్యాన్లు, లైట్లు ఏర్పాటు చేయాలన్నారు. చివరి పరీక్ష ఈనెల 31న జరగనుంది. ఒకవేళ ఆరోజున రంజాన్ పండగ జరిపితే పరీక్షను ఏప్రిల్ ఒకటోతేదీన నిర్వహిస్తారు. పరీక్షల నిర్వహణకు జిల్లా పరిశీలకులుగా పాఠశాల విద్యాశాఖ అడిషినల్ కమిషనర్ దేవేంద్రరెడ్డిని నియమించారు.

ఇదిలావుండగా ఆదివారం గోపాలపట్నం జడ్పీ బాల, బాలికల పాఠశాలల్లో పరీక్షల ఏర్పాట్లను దేవేంద్రరెడ్డి, డీఈవో ప్రేమ్‌కుమార్ పరిశీలించారు. పరీక్షలు నిర్వహించే పాఠశాల బయట సంబంధిత కేంద్రం నంబరు, ఎంత మంది పరీక్షలు రాస్తున్నారనే

... మిగతా 6వ పేజీలో

ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం

ద్వారకాబస్‌స్టేషన్, మార్చి 16 (ఆంధ్రజ్యోతి):

జిల్లాలో పదోతరగతి పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులందరినీ ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా కేంద్రాలకు చేరుస్తామని అధికారులు తెలిపారు. మొత్తం ఏడు డిపోల నుంచి 150 బస్సులు నడపనున్నామని, షెడ్యూల్ సర్వీసులతో పాటు ప్రత్యేక సర్వీసులు నడుస్తాయన్నారు. పరీక్ష సమయానికి ముందు, ముగిసిన 2.30 గంటల తరువాత వరకు బస్సులు అందుబాటులో ఉంటాయన్నారు. ప్రధాన బస్టాపులు, జంక్షన్‌లలో సూపర్‌వైజర్లు, కంట్రోలర్లు విద్యార్థుల సంఖ్య ఆధారంగా ప్రత్యేక సర్వీసులు ఏర్పాటు చేస్తారన్నారు. షెడ్యూల్ సర్వీసులతో పాటు ప్రత్యేక బస్సుల్లో హాల్‌టికెట్ చూపించి ఉచితంగా ప్రయాణించవచ్చన్నారు.

ఖాళీ అవుతున్న స్టీల్‌ప్లాంటు

- ఈ నెలాఖరున సుమారు 1,300 మంది ఉద్యోగ విరమణ

ఉక్కుటౌన్‌షిప్, మార్చి 16 (ఆంధ్రజ్యోతి):



విశాఖ స్టీల్‌ప్లాంటులో ఉద్యోగుల సంఖ్య క్రమేణా తగ్గిపోతోంది. ఈ నెలాఖరున (మార్చి 31)న సుమారు 1,300 మంది వరకు ఉద్యోగ విరమణ చేయనున్నారు. వీరిలో 1,200 మంది వీఆర్‌ఎస్ తీసుకుంటుండగా, మరో వంద మంది వరకు రెగ్యులర్ ఉద్యోగులున్నారు. ఒకేసారి ప్లాంటులో 1,300 మంది ఉద్యోగులు తగ్గిపోవడం ఇదే తొలిసారి. వీఆర్‌ఎస్‌కు అర్హత సాధించిన ఉద్యోగులు ఈ నెలలో గరిష్ఠంగా మూడు సెలవులు మాత్రమే వినియోగించుకోవాలి. తప్పనిసరి పరిస్థితుల్లో సెలవు కావాలంటే డైరెక్టర్ స్థాయి అధికారి అనుమతి తీసుకోవాలి. అయితే ఆ ఉద్యోగులు ప్రస్తుతం సెలవులు పెట్టడం లేదు. ఇదిలావుండగా ప్లాంటులో పూర్తిస్థాయి ఉత్పత్తి తీయాలని, ఉద్యోగుల సంఖ్య పెంచాలని, నిర్వాసితుల కు ఉపాధి కల్పించాలని కార్మిక సంఘాల నాయకులు, నిర్వాసిత నాయకులు డిమాండ్ చేస్తున్న క్రమంలో భారీగా ఉద్యోగ విరమణ చేయడం విశేషం. త్వరలో బ్లాస్ట్‌ఫర్నేస్-3లో ఉత్పత్తి ప్రారంభించేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్న క్రమంలో ఉద్యోగ విరమణలతో సమస్యలు తలెత్తుతాయని కార్మిక నాయకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

ట్రావెల్స్ బస్సు నుంచి మంటలు

- విశాఖ నుంచి హైదరాబాద్‌కు వెళుతుండగా ఎస్.రాయవరం మండలంలో ఘటన
- భయంతో పరుగులు తీసిన 36 మంది ప్రయాణికులు

- 6వ పేజీలో

దూర విద్య పేరిట దగా!

ఉత్తరాంధ్రలోని కొన్ని కాలేజీల అత్యుత్సాహం

- రెగ్యులర్ డిగ్రీ సర్టిఫికెట్ పేరుతో ప్రచారం
- విద్యార్థుల నుంచి భారీగా ఫీజులు వసూలు
- లేటరల్ ఎంట్రీకి అవకాశం లేదంటున్న ఏయూ అధికారులు



(విశాఖపట్నం, ఆంధ్రజ్యోతి)

'డిగ్రీ మధ్యలో ఆపేశారా.? ఇంటర్ ఉత్తీర్ణులైనా రెగ్యులర్ డిగ్రీ చేయలేని పరిస్థితుల్లో ఉన్నారా.? డిగ్రీ సర్టిఫికెట్‌కు సమానమైన వందశాతం పాస్ రిజల్ట్‌తో డిగ్రీ చేయాలనుకునే వారికి అవకాశాన్ని కల్పిస్తున్నాం' అంటూ పలు ప్రైవేటు కాలేజీ యాజమాన్యాలు పెద్దఎత్తున ప్రచారం చేస్తున్నాయి. బీఏ, బీకాం, బీఎస్సీ, ఎంఏ, ఎంకాం ఎమ్మెస్సీ, ఎంబీఏ, ఎంసీఏ వంటి కోర్సులు పూర్తిచేసే అవకాశం ఉందని సామాజిక మాధ్యమాల్లో హల్‌చల్ చేస్తున్నారు. ఇందుకోసం దూరవిద్య అధికారుల అనుమతి లేకుండానే దందా కొనసాగిస్తున్నారు.

ఇటీవల లేటరల్ ఎంట్రీలో ప్రవేశాలు కల్పించేందుకు ఏయూ అధికారులు సిద్ధమయ్యారు. కానీ అనేక ఇబ్బందులు ఎదురవుతాయని 'ఆంధ్రజ్యోతి'లో కథనం ప్రచురితమవవడంతో వెనక్కి తగ్గారు. అయినప్పటికీ ఉత్తరాంధ్ర పరిధిలోని పదికిపైగా కాలేజీలు ఈ తరహా ప్రవేశాలు కల్పిస్తున్నట్టు చెబుతున్నారు. ఒక్కో సబ్జెక్ట్ పూర్తి చేసేందుకు రూ.10 వేల వరకు వసూలు చేస్తున్నట్టు సమాచారం. ఇందుకోసం కొందరు దళారులను నియమించుకుని మరీ దందా సాగిస్తున్నట్టు తెలిసింది. వీరు తమకు తెలిసిన వారినుంచి ఫీజు చెల్లించేలా చర్యలు తీసుకుంటున్నారు.

అనుమతి అవసరంలేదా?

ఆంధ్ర విశ్వవిద్యాలయం పరిధిలోని దూర విద్యా కేంద్రం అనుమతితో కళాశాలలు ఈ ప్రవేశాలను కల్పించాలి. కానీ దూర విద్యా కేంద్రం అధికారులు ఈ తరహా ప్రవేశాలకు ఎలాంటి అనుమతులు ఇవ్వలేదని చెబుతున్నారు. కానీ రెగ్యులర్ డిగ్రీకి సమానమైన డిగ్రీని అందిస్తామని

... మిగతా 6వ పేజీలో

మహోన్నతుడు పొట్టి శ్రీరాములు



పొట్టి శ్రీరాములు చిత్ర పటానికి పూలమాల వేసి నివాళి అర్పిస్తున్న జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్

- అమరజీవికి కలెక్టరేట్‌లో ఘన నివాళి

మహారాణిపేట, మార్చి 16 (ఆంధ్రజ్యోతి): మహోన్నతుడు అమరజీవి పొట్టి శ్రీరాములు అని, అతని జీవితం భావితరాలకు ఆదర్శమని జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్ అన్నారు. పొట్టి శ్రీరాములు 125వ జయంతి సందర్భంగా ఆదివారం కలెక్టరేట్‌లో అతని చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అనుకున్న లక్ష్యం సాధించేందుకు ప్రాణాలు సైతం పణంగా పెట్టిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు ప్రాణాలు అర్పించిన అమరజీవి అన్నారు. ఈ కార్యక్రమంలో డీఆర్వో భవానీ శంకర్, ఈవో ఈశ్వరరావు, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

బొర్రా గుహల అభివృద్ధికి అవరోధాలు

రూ.24.09 కోట్ల పనులు చేపట్టేందుకు ముందుకు రాని బిడ్డర్లు

- గత వైసీపీ ప్రభుత్వంలో బిల్లులు అందక ఇబ్బందులు
- కేంద్ర ప్రభుత్వ నిధులతో చేపట్టే పనులైనా అనాసక్తి
- ప్రభుత్వం మారినా పనులకు కలగని మోక్షం
- మరోసారి టెండర్లు ఆహ్వానించిన ఏపీటీడీసీ

(విశాఖపట్నం, ఆంధ్రజ్యోతి)



బొర్రా గుహల అభివృద్ధికి కాంట్రాక్టర్లు ముందుకు రావడం లేదు. గత వైసీపీ హయాంలో పనులు చేసినా బిల్లులు అందకపోవడంతో కేంద్ర ప్రభుత్వ నిధులతో చేపట్టనున్న పనులైనప్పటికీ ఎవరూ ఉత్సాహం చూపించ లేదు. రాష్ట్రంలో ప్రభుత్వం మారినా ఇప్పటికీ ఈ పనులకు మోక్షం కలగడం లేదు. దీంతో బొర్రా కేవ్స్ ఎక్స్‌పీరియన్స్ పేరుతో చేపట్టనున్న అభివృద్ధి పనులు బ్యాడ్ ఎక్స్‌పీరియన్స్ మిగులుస్తున్నాయి. అల్లూరి సీతారామరాజు జిల్లా అనంతగిరి మండలంలోని బొర్రా గుహలను అభివృద్ధి చేయడానికి అధికారులు టెండర్లు పిలిస్తే పనులు చేపట్టేందుకు ఎవరూ ముందుకు రావడం లేదు. గత ఏడాది కేంద్ర ప్రభుత్వం స్వదేశీ దర్శన్ 2.ఓ కింద రూ.30 కోట్లు మంజూరు చేసింది. అందులో రూ.24.09 కోట్లతో బొర్రా గుహలను వివిధ రకాలుగా అభివృద్ధి చేయడానికి ఆంధ్రప్రదేశ్ పర్యాటక అభివృద్ధి సంస్థ (ఏపీటీడీసీ) ప్రణాళిక రూపొందించింది. సెప్టెంబరు 2024లో రిక్వెస్ట్ ఫర్ ప్రపోజల్‌తో రావాలని బిడ్డర్లను ఆహ్వానించింది. దానికి 'బొర్రా కేవ్స్ ఎక్స్‌పీరియన్స్' అని పేరు పెట్టింది. అయితే అంతకుముందు ప్రభుత్వంలో పర్యాటక శాఖ చేపట్టిన ప్రాజెక్టులకు సకాలంలో నిధులు ఇవ్వకపోవడంతో ఉమ్మడి విశాఖ జిల్లాలో అనేకం మధ్యలోనే నిలిచిపోయాయి. ఇందులో లంబసింగిలో కాటేజీలు, విశాఖ నగరంలో అప్పుఘర్ యాత్రీ నివాస్, అరకులో మరికొన్ని ఆ జాబితాలో ఉన్నాయి. కాంట్రాక్టర్లు ముందు డబ్బులు పెట్టి పనులు చేసినా, నిధులు విడుదల చేయడంలో ప్రభుత్వం అలసత్వం ప్రదర్శించింది. కొత్త ప్రభుత్వం వచ్చిన తరువాత కూడా పాతవాటిని పూర్తి చేయడంపై దృష్టి సారించలేదు. దాంతో కొత్త ప్రాజెక్టులను చేపడితే ఇరుక్కుపోతామనే భావనతో ఎవరూ ఆసక్తి చూపించడం లేదని సమాచారం. దాంతో ఏపీటీడీసీ మరోసారి బిడ్డర్లు ముందుకు రావాలని గత శుక్రవారం ప్రకటన జారీ చేసింది.

ఏమి చేయాలని అనుకుంటున్నారంటే..?

బొర్రా గుహలకు రోజూ వేల

... మిగతా 6వ పేజీలో

నీటి ఎద్దడి నివారణకు చర్యలు చేపట్టండి

» ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులకు ఎంపీపీ వాసురాజు ఆదేశం » రూ. 2.50 కోట్లతో తాటితూరు గోస్తనీ నదిపై కాజ్‌వే నిర్మాణం » మండల సమావేశంలో ప్రకటన

భీమునిపట్నం, మార్చి 16 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఏ ఒక్క గ్రామంలోనూ తాగునీటి ఎద్దడితో ఇబ్బంది పడుతున్నామని ప్రజలు బాధపడకుండా గ్రామీణ నీటి సరఫరా అధికారులు సత్వర చర్యలు చేపట్టాలని భీమిలి మండల పరిషత్ అధ్యక్షుడు డీవీఎస్ఎస్ఎన్ రాజు (వాసురాజు) కోరారు. ఆదివారం మధ్యాహ్నం మండల పరిషత్ సమావేశ మందిరంలో సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా టి.నగరపాలెం ఎంపీటీసీ పల్లా నీలిమ మాట్లాడుతూ తమ పంచాయతీలో తాగునీటి సమస్యతో గ్రామస్థులు ఇబ్బంది పడుతున్నారని, గొల్లలపాలెంలో నీటి ఎద్దడి తీవ్రంగా ఉందన్నారు. అలాగే, తాటితూరు పంచాయతీ వేములవారి కల్లాలు, మూలకద్దు పంచాయతీ, గొల్లల తాళ్లవలసలలో నీటి ఎద్దడి నెలకొని ఉందంటూ తాటితూరు ఎంపీటీసీ ఉండభట్ల ఆదిలక్ష్మి, రేఖవానిపాలెం సర్పంచ్ సమ్మిడి శ్రీను, తాళ్లవలస ఎంపీటీసీ కోరాడ రమణ తెలిపారు.

ఈ నేపథ్యంలో ఎంపీపీ వాసురాజు జోక్యం చేసుకుని మండలంలోని 16 పంచాయతీలలో వేసవిలో ఎక్కడాతాగునీటి ఎద్దడి ఉండకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఇది వరకే స్పష్టం చేశామని, అయినా వేసవి ప్రారంభమైన కొద్ది రోజులకే అదే సమస్య వినబడుతోందన్నారు. వెంటనే ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు సత్వర చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అలాగే, ఎంపీటీసీలు, సర్పంచ్ లు కూడా నీటి ఎద్దడి సమస్యను ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులతో పాటు తన దృష్టికి కూడా తీసుకురావాలన్నారు. నిధుల సమస్య ఉన్నా సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ వాసురావు

అనంతరం, మండల వ్యవసాయాధికారి శివకోమలి మాట్లాడుతూ, రబీ సీజన్ కోసం చోడి, నువ్వులు విత్తనాలు రాయితీపై సిద్ధంగా ఉన్నాయన్నారు. అలాగే, ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతీ గ్రామంలో కనీసం 30-50 ఎకరాల్లో ప్రకృతి వ్యవసాయ సాగు ఉండాలని, ఇందుకు రైతాంగం తగిన సహకారం అందించాలని కోరారు. ఈపీడీసీఎల్ అధికారులు మాట్లాడుతూ పీఎం సూర్యాఘర్, పీఎం కుసుమ పథకాలను విద్యుత్ వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. తీరప్రాంత గ్రామాలైన పెద నాగమయ్యపాలెం, చిన నాగమయ్యపాలెంలలో విద్యుత్తు వైర్లు తరచూ తుప్పుపట్టిపోతున్నందున ఈపీడీసీఎల్ అధికారులు తగిన చర్యలు తీసుకోవాలనిపెదనాగమయ్యపాలెం సర్పంచ్ బొడ్డు సత్తమ్మ కోరారు.

తహసీల్దారు పైలా రామారావు మాట్లాడుతూ 2019,క్టోబరు 15 నాటికి ప్రభుత్వ స్థలం ఆక్రమించి ఇళ్లు నిర్మించుకొని నివాసం ఉంటున్న వారికి తగిన ఇంటిపన్ను, కరెంట్ బిల్లులు, మంచినీటి పన్నులు తదితర ఆధారాలు ఉంటే జీవో నంబరు 30 ప్రకారం క్రమబద్ధీకరణ చేస్తున్నట్టు తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగపర్చుకునేలా అవగాహన కల్పించాలని కోరారు.

ఎంపీడీవో మనుమంతరావు మాట్లాడుతూ బీసీ కార్పొరేషన్ మండలానికి 186 యూనిట్లు మంజూరు చేసారని, ఇందులో 50 శాతం రాయితీ, మరో 50 శాతం బ్యాంక్ లోన్ అవకాశం ఉంటుందని, అర్హులైన బీసీ అభ్యర్థులు రుణాలను సద్వినియోగపర్చుకోవాలని కోరారు. ఈ సందర్భంగా, ఎంపీపీ వాసురాజు మాట్లాడుతూ ఏన్నో సంవత్సరాలుగా నిరీక్షిస్తున్న తాటితూరు గోస్తనీ నదిపై కాజ్‌వేకు ప్రభుత్వం రూ. 2.50 కోట్లు నిధులు మంజూరు చేసిందని హర్షం వ్యక్తం చేశారు. ఈ కాజ్‌వే లేక నది ఆవలకు వెళ్లడానికి ప్రజలతో పాటు విద్యార్థులు పలు ఇబ్బందులు ఎదుర్కొనేవారని, త్వరలో ఆ సమస్య పరిష్కారం అవుతుందని ఆనందం వ్యక్తం చేసారు. త్వరలో ఈ పనులు ప్రారంభమవుతాయన్నారు. ఈ సమావేశంలో మండల పరిషత్ వైస్ ప్రెసిడెంట్ బోని బంగారునాయుడు, పలువురు ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, వివిధ శాఖల మండల అధికారులు పాల్గొన్నారు.

ట్రావెల్స్ బస్సు నుంచి మంటలు

» వెనుక వస్తున్న వాహనచోదకులు అప్రమత్తం చేయడంతో తప్పిన ప్రమాదం
» విశాఖ నుంచి హైదరాబాద్‌కు వెళుతున్న బస్సు



మంటలు ఆర్పుతున్న దృశ్యం

ఎస్. రాయవరం, మార్చి 16 (ఆంధ్రజ్యోతి) : విశాఖపట్నం నుంచి హైదరాబాద్‌కు 36 మంది ప్రయాణికులతో వెళుతున్న వీఆర్ఎల్ ట్రావెల్ బస్సు నుంచి ఆదివారం రాత్రి 10 గంటల సమయంలో మంట లు వ్యాపించాయి. అటుగా వెళుతున్న వాహనచోదకులు డ్రైవర్‌ను అప్రమత్తం చేయడంతో పెనుప్రమాదం తప్పింది. మండలంలోని గెడ్డపాలెం జంక్షన్ సమీపంలో జాతీయ రహదారిపై ఈ సంఘటన జరిగింది. డ్రైవర్ బస్సును రోడ్డు పక్కన నిలపడంతో ప్రయాణికులు భయంతో బయటకు పరుగులు తీశారు. బస్సు వెనుక భాగంలో ఉన్న చక్రాల నుంచి మంటలు రావడంతో వెంటనే అగ్నిమాపక సిబ్బందికి సమాచారం ఇచ్చారు. సిబ్బంది వచ్చి మంటలను అదుపు చేశారు. దీంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. వెనుక చక్రాల డ్రమ్ము పట్టేయడంతో మంటలు వ్యాపించాయని డ్రైవర్ తెలిపాడు. మరో బస్సులో తమను తరలించాలని డ్రైవర్‌ను ప్రయాణికులు కోరారు. అయితే తానేమీ చేయలేనని డ్రైవర్ చెప్పడంతో అసహనం వ్యక్తం చేశారు. బస్సులో 36 మంది ప్రయాణిలు ఉండగా, వీరిలో సగం మంది మహిళలు ఉన్నారు. వీరంతా చీకట్లో దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. ఆదివారం అర్ధరాత్రి 12 గంటల వరకు వేచి ఉన్నారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం



మంజూరు పత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే వెలగపూడి

ఎంవీపీ కాలనీ, మార్చి 16 (ఆంధ్రజ్యోతి) : సముద్రంలో చేపల వేటకు వెళ్లి మృతి చెందిన అప్పుఘర్ ప్రాంతానికి చెందిన ఉమ్మిడి అనిల్ కుటుంబానికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి రూ. 5 లక్షలు మంజూరయ్యాయి. ఈ మొత్తాన్ని విశాఖ తూర్పు నియోజకవర్గం ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు ఆదివారం మృతుడి కుటుంబం ఇంటికి వెళ్లి అందించారు. కార్యక్రమంలో పద్దెనిదో వార్డు కార్పొరేటరు గొలగాని మంగవేణి పోలారావు, వెలగపూడి ప్రతాప్‌రుద్ర, నాయకులు కర్రి రామారావు, మాసేను, నూకరత్నం, ఎల్లాజీ, గురయ్య, సింహాద్రి పాల్గొన్నారు.

చర్చికి నష్టం వాటిల్లకుండా చూడండి

ఎమ్మెల్యే గంటాకు ఆంధ్రా బాప్టిస్ట్ చర్చి ప్రతినిధుల వినతి



ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావుకు వినతిపత్రం అందజేస్తున్న చర్చి ప్రతినిధులు

భీమునిపట్నం, మార్చి 16 (ఆంధ్రజ్యోతి) : భీమిలిలో బ్యాంక్ రోడ్డులో ఉన్న చారిత్రాత్మక ఆంధ్రా బాప్టిస్ట్ చర్చికి రహదారుల విస్తరణలో ఏ విధమైన ఇబ్బందులు లేకుండా చూడాలని ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావును ఆ చర్చి సంఘం ప్రతినిధులు కోరారు. నగరంలోని ఎమ్మెల్యే గంటా ఆఫీసులో ఆయనను చర్చి సంఘం అధ్యక్షుడు కేఎస్ఎం సుధాకర్ ఆధ్వర్యంలో పలువురు ప్రతినిధులు కలిసి వినతిపత్రం అందజేశారు. ఆయనతో బాటు చర్చి సంఘం ప్రతినిధులు రవికుమార్, పీఎస్ చంద్, ఆల్బర్ట్ సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ కోతలు లేని నియోజకవర్గంగా భీమిలి

ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు



చిట్టివలసలో విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు

తగరపువలస, మార్చి 16 (ఆంధ్రజ్యోతి) : విద్యుత్తు సమస్యలు, సరఫరాలో కోతలు లేని నియోజకవర్గంగా భీమిలిని తీర్చిదిద్దుతున్నామని ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు పేర్కొన్నారు. చిట్టివలసలో రూ.3 కోట్లతో 33.11 కేవీ విద్యుత్ సబ్ స్టేషన్‌కు ఆయన ఆదివారం సాయంత్రం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా గంటా శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యుత్ కనెక్షన్లు పెరిగిపోతున్నందున అవసరమైన ప్రాంతాలను గుర్తించి సబ్‌స్టేషన్‌లను ఏర్పాటు చేయాలని కోరారు.ఎక్కువ సబ్ స్టేషన్లు ఉంటే సరఫరాలో అంతరాయాన్ని నివారించవచ్చన్నారు.భీమిలి నియోజకవర్గంలో విద్యుత్ సమస్యలు లేకుండా చూస్తామని, ఇందుకోసం అధికారులు కృషి చేయాలన్నారు. సబ్ స్టేషన్ల పరిధిలో ఎప్పటికప్పుడు వినియోగదారుల సమావేశాలను ఏర్పాటు చేసి సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమానికి ట్రాన్స్‌కో సూపరింటెండెంట్ ఇంజనీర్ జి. శ్యాంబాబు అధ్యక్షత వహించారు. నిర్మాణాన్ని సకాలంలో పూర్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జోన్-2 ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి.శ్రీనివాసరావు, భీమిలి సబ్ డివిజన్ డిప్యూటీ ఈఈ ఆర్. రమేష్, సహాయ ఇంజనీర్లు సకరయ్య, బి.రవి,హరిప్రసాద్, పలువురు టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

103 మంది రక్తదానం

భీమునిపట్నం, మార్చి 16 (ఆంధ్రజ్యోతి) : భీమిలి నీడీ వెల్ఫేర్ అసోషియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన రక్తదాన శిబిరం నిర్వహించారు. ది సన్ స్కూల్ ఆవరణలో నిర్వహించిన ఈ శిబిరంలో 103 మంది రక్తదానం చేయడం విశేషం. విశాఖ బ్లడ్ బ్యాంక్ సిబ్బంది బ్లడ్ యూనిట్లను సేకరించారు. ఈ సందర్భంగా, ది సన్ స్కూల్ కరస్పాండెంట్ కె.శ్రీనివాసరావు మాట్లాడుతూ, రక్తదాన శిబిరం విజయవంతానికి సహకరించిన రక్తదాతలకు కృతజ్ఞతలు తెలిపి సత్కరించారు. ఈ సన్ స్కూల్, బ్లిస్ యాజమాన్యం వారు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో నీడీ వెల్ఫేర్ అసోషియేషన్ ప్రతినిధులు ఎం.షణ్ముఖరావు, ఎ.నాగరాజు, ఆర్‌బి కృష్ణమూర్తి, వి. శ్రీకాంత్, పి. త్రినాద్, జి. నూకరాజు, జి.నరేంద్రకుమార్ తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి 'పది' పరీక్షలు

... 5వ పేజీ తరువాయి

వివరాలు ఏర్పాటుచేశారు. క్వీన్‌మేరీస్ ఉన్నత పాఠశాలలో ఫ్లయింగ్ స్క్వాడ్స్‌తో జిల్లా పరిశీలకుడు సమావేశమయ్యారు.

కలెక్టర్, డీఈవో శుభాకాంక్షలు

పదో తరగతి పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు కలెక్టర్ ఎంఎన్.హరేంధిర ప్రసాద్, డీఈవో ప్రేమ్‌కుమార్ శుభాకాంక్షలు తెలిపారు. ప్రశాంతంగా పరీక్షలు రాయాలని సూచించారు. సకాలంలో కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు.

దూర విద్య పేరిట దగా!

... 5వ పేజీ తరువాయి

కొందరు ప్రచారం చేస్తుండడం గమనార్హం. పైగా వందశాతం పాస్ గ్యారంటీ అంటూ విద్యార్థులను మోసం చేస్తున్నారు. కొన్ని కాలేజీలు బహిరంగంగానే ఈ తరహా ప్రచారంతో ప్రవేశాలను కల్పించి, రూ.లక్షల్లో వసూలు చేస్తున్నారు. ఈ వ్యవహారం వెనుక డబ్బులు చేతులు మారిందనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఉన్నతాధికారులు ప్రత్యేకంగాదృష్టి సారించాలని పలువురు కోరుతున్నారు.

అడ్డగోలు వ్యవహారాలు

దూర విద్యా కేంద్రాన్ని అడ్డు పెట్టుకుని కొన్ని కాలేజీలు అడ్డగోలు వ్యవహారాలకు తెర తీశాయనే విమర్శలున్నాయి. డిగ్రీ పూర్తి చేయలేనివారు, ఆ కోరిక ఉన్నా ప్రైవేటు ఉద్యోగాల్లో స్థిర పడిన వారిని లక్ష్యంగా చేసుకుని ఇటువంటి దందాకు తెరతీస్తున్నారు.

ఇటువంటి కాలేజీలపై అధికారులు ప్రత్యేకంగా దృష్టి సారించాలి. దీనిపై ఏయూ దూర విద్యా కేంద్రం డైరెక్టర్ ప్రొఫెసర్ విజయ్‌మోహన్‌ను వివరణ కోరగా ఈ తరహా ప్రవేశాలకు అవకావం కల్పించలే దన్నారు. ఏయూ అధికారులను సంప్రదించ కుండా విద్యార్థులు ఫీజులు చెల్లించవద్దన్నారు. నోటిఫికేషన్ ఇస్తే వెబ్‌సైట్‌లో వివరాలు ఉంటాయని, అప్పుడు మాత్రమే స్పందించాలన్నారు. ఈ తరహా చర్యలకు పాల్పడుతున్న వారిపై దృష్టి సారించి కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

పదో తరగతి పరీక్షలకు సిద్ధం

» 711 మంది విద్యార్థులకు నాలుగు కేంద్రాల కేటాయింపు

పద్మనాభం, పద్మనాభం రూరల్, మార్చి 16 (ఆంధ్రజ్యోతి): సోమవారం నుంచి ప్రారంభం కానున్న పదో తరగతి పరీక్షలకు సర్వం సిద్ధం చేశామని మండల విద్యాశాఖాధికారి పి.రమణ చెప్పారు. ఏప్రిల్ 1 వరకు ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.45 వరకు పరీక్షలు జరుగుతాయన్నారు. విద్యార్థులు 9 గంటలకు పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలన్నారు. మండలంలో రెడ్డిపల్లి, పద్మనాభం, రేవిడి-వెంకటాపురం, మద్ది జెడ్పీ పాఠశాలలను పరీక్ష కేంద్రాలుగా గుర్తించారన్నారు. ఈ నాలుగు కేంద్రాల్లో 16 ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలకు చెందిన 711 మంది విద్యార్థులు పదో తరగతి పరీక్షలు రాస్తారన్నారు. ఆయా కేంద్రాల ప్రధానోపాధ్యాయులు పరీక్షల చీఫ్‌లుగా వ్యవహరించనుండగా వివిధ పాఠశాలలకు చెందిన వారిని డిపార్టుమెంటల్ అధికారులుగా ఇప్పటికే నియామకం చేశారు. మొత్తం 40 మందిని పరీక్షల నిర్వహణకు ఇన్విజిలేటర్లుగా ఉపాధ్యాయులను నియమిస్తూ జిల్లా విద్యాశాఖాధికారి ఆదేశాలు జారీ చేశారు. అన్ని పరీక్ష కేంద్రాలలో బెంచీలు, తాగునీటి సదుపాయం, ఫ్యాన్లు, లైట్లు ఏర్పాటు చేశామన్నారు. ఆయా కేంద్రాలలో వైద్య శిబిరం కూడా రేవిడి పీహెచ్‌సీ వైద్య సిబ్బంది నిర్వహిస్తారన్నారు. పద్మనాభం సీఐ సీహెచ్ శ్రీధర్ ఆధ్వర్యంలో ప్రతీ కేంద్రం వద్ద పోలీసు బందోబస్తు ఉంటుందన్నారు. పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించడానికి అందరూ సహకరించాలని కోరారు.



పద్మనాభంలోని పదో తరగతి పరీక్షల కేంద్రం

ఓపెన్ స్కూల్ ద్వారా 175 మంది

మండలంలో ఓపెన్‌స్కూల్ ద్వారా 175 మందికి పదో తరగతి పరీక్షలు ప్రారంభమవుతాయని ఎంఈఓ రమణ చెప్పారు. ఈపరీక్షల కోసం మద్ది, రెడ్డిపల్లి, రేవిడి జెడ్పీ పాఠశాలలను కేంద్రాలుగా కేటాయించారన్నారు. మార్చి 28 వరకు ప్రతీ రోజు ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పరీక్షలు నిర్వహిస్తామన్నారు.

అప్పన్న రథానికి మెరుగులు



రథాన్ని శుభ్రపరుస్తున్న పారిశుధ్య సిబ్బంది

సింహాచలం, మార్చి 16 (ఆంధ్రజ్యోతి): చైత్ర శుద్ధ ఏకాదశి అనగా రానున్న ఏప్రిల్ 8న రాత్రి జరగనున్న వార్షిక తిరుకల్యాణోత్సవం పురస్కరించుకుని వరాహలక్ష్మీనృసింహస్వామి రథోత్సవం అంగరంగ వైభవంగా జరుపనున్నారు. ఏడాదిగా ఎండకు ఎండి వానకు తడుస్తూ, దుమ్మూ ధూళి పడుతున్న రథానికి మెరుగులు దిద్దే పనిని దేవాలయ పారిశుధ్య విభాగం కార్మికులు శ్రీకారం చుట్టారు. దానిలో భాగంగా రథానికి అంటిన ధూళిని నీటితో తొలగించి శుభ్రపరిచే పనిలో కార్మికులు నిమగ్నమయ్యారు.

పిల్లల నడవడికపై ప్రత్యేక దృష్టి అవసరం: మేజిస్ట్రేట్ సౌజన్య



మేజిస్ట్రేట్ సౌజన్యను సత్కరిస్తున్న దృశ్యం

పద్మనాభం, మార్చి 16 (ఆంధ్రజ్యోతి): తల్లిదండ్రులు పిల్లల నడవడిక పట్ల ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని భీమిలి మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ సౌజన్య సూచించారు. భీమిలి న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన సదస్సులో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. పిల్లలు పెడదారి పడకుండా తల్లిదండ్రులు నిరంతరం గమనించాలన్నారు. వారి సమస్యలను అడిగి తెలుసుకోవాలన్నారు. విద్యార్థులు కూడా సమాజాన్ని అవగాహన చేసుకొని జీవిత లక్ష్యాల సాధనపై దృష్టి సారించాలన్నారు. 18 ఏళ్లలోపు బాలబాలికలపై ఎటువంటి దాడులు, ఇతర సంఘటనలు జరిగినా వారికి రక్షణ కల్పించడానికి పోక్సో చట్టం ఉందన్నారు. ఈ చట్టం ప్రకారం కేసు నమోదు చేస్తే బాధితులకు తక్షణ న్యాయం జరగడమే కాకుండా త్వరితగతిన విచారణ జరిగి నిందితులకు శిక్ష వెనువెంటనే అమలవుతుందన్నారు. శాంతిభద్రతల పరిరక్షణకు ప్రతీ ఒక్కరూ తోడ్పాటు అందించాలన్నారు. మధురవాడ జోన్ ఏసీపీ ఎస్.అప్పలరాజు మాట్లాడుతూ పిల్లలకు బైక్‌లు, ఫోనులు ఇచ్చేటప్పుడు వారు జాగ్రత్తగా మసులుకునే విధంగా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా మేజిస్ట్రేట్, ఏసీపీలను దుశ్శాలువాలతో సత్కరించారు. సదస్సులో పాల్గొన్న విద్యార్థులకు పోలీసులు పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐ సీహెచ్ శ్రీధర్, ఎస్ఐ సురేష్, ఎంపీపీ కె.రాంబాబు, టీడీపీ నాయకులు నగేష్‌కుమార్, సత్యనారాయణ, న్యాయవాదులు, రామారావు, కనకమహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల పరిశీలన

కొమ్మాది, మార్చి 16 (ఆంధ్రజ్యోతి): అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని జీ.వి.ఎం.సి. అధికారులను రాష్ట్ర టి.డి.పి నాయకుడు మొల్లి లక్ష్మణరావు కోరారు. ఆదివారం 5వ వార్డులోని సాయిరాం కాలనీలో రోడ్ల నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. రహదారుల నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని కాలనీవాసులకు ఇబ్బందులు తలెత్తకుండా పనులు నిర్వహించి త్వరితగతిని పనులు పూర్తిచేయాలని కోరారు. వార్డులోని అభివృద్ధి పనులకు సహకరించిన ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావుకు కృతజ్ఞతలు తెలిపారు.

సీతాకోక చిలుకల కనువిందు

... 5వ పేజీ తరువాయి

నరికేయడం, శరవేగంగా మానవ ఆవాసాలు విస్తరించడం, వర్షాలు తగ్గడం, వేడి వాతావరణం నెలకొనడం వంటి ప్రతికూల పరిస్థితులు సీతాకోక చిలుకల ఉనికిపై ప్రభావం చూపుతున్నాయి. కంబాలకొండ, జూ, కైలాసగిరి, యారాడ కొండ పరిసరాల్లో గుంపులుగా సంచరించే సీతాకోకచిలుకలు ఇప్పుడు బాగా తగ్గిపోయాయి. సమూహంగా పయనించడం వీటి ప్రత్యేకత. కేవలం 20 రోజులు మాత్రమే జీవించే సీతాకోక చిలుక ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి నిత్యం వలస పోతుంటాయి. మధ్యలో కొన్ని రకాల ఔషధ మొక్కలు, గుబురుగా ఉండే మొక్కలపై గుడ్లు పెడతాయి. విశాఖ నుంచి ఒడిశా వరకు సీతాకోక చిలుకలకు ఆహ్లాదకరమైన వాతావరణం ఉంటుంది. అయితే ప్రస్తుతం వాతావరణంలో మార్పుల నేపథ్యంలో వాటి ఉనికి ప్రమాదంలో పడింది.

బొర్రా గుహల అభివృద్ధికి అవరోధాలు

... 5వ పేజీ తరువాయి

సంఖ్యలో వచ్చే పర్యాటకులకు సరైన ప్రయాణ, పార్కింగ్, వసతి సౌకర్యాలు లేవు. వీటి కోసం 5.89 ఎకరాల స్థలంలో రూ.24 కోట్లతో పనులు చేపట్టాలని ఏపీటీడీసీ ప్రణాళిక రూపొందించింది. అందులో రెండు ఎకరాలు పార్కింగ్‌కు కేటాయించారు. బొర్రా గుహలకు వచ్చే మార్గంలో అందమైన స్వాగత ద్వారం, గుహల వద్ద మరో ద్వారం ఏర్పాటు చేయాలని డిజైన్లు సిద్ధం చేశారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ఎలక్ట్రిక్ చార్జింగ్ వాహనాలను వినియోగంలోకి తీసుకురావాలని ప్రతిపాదించారు. ప్రధాన మార్గం నుంచి గుహల వరకు వాటినే నడపాలని నిర్ణయించారు. పర్యాటకుల కోసం టాయిలెట్లు, లగేజీ భద్రపరచుకునే గదులు తదితరాలు అందులో ఉన్నాయి. స్థానిక గిరిజనులు తయారుచేసిన కళాకృతులు, పండించిన ఆర్గానిక్ ఉత్పత్తులను విక్రయించుకోవడానికి మార్కెట్ ప్లాన్ చేశారు. గుహలకు వెళ్లే మార్గంలో రెండు వైపులా ఫుట్‌పాత్‌లు, లోయల అందాలను తిలకించేందుకు వ్యూ పాయింట్లు, విజువల్ డెక్‌లకు స్థలాలు ఎంపిక చేశారు. ఎంటర్‌టెయిన్‌మెంట్ కోసం ఎడ్వెంచర్ స్పోర్ట్స్, ఎగ్జిబిషన్ నిర్వహించాలని ప్రణాళికలు సిద్ధం చేశారు. గుహ లోపలి అందాలను విభిన్న కోణాల్లో చూపించడానికి సౌండ్ అండ్ లైటింగ్ సిస్టమ్‌ను ప్లాన్ చేశారు. ఇది మంచి ప్రాజెక్ట్ అయినప్పటికీ పర్యాటక శాఖ నిధులు మంజూరుకు ముందుకు రాకపోవడంతో ఆసక్తి ఉన్నప్పటికీ కాంట్రాక్టర్లు ముందుకు రావడం లేదనే వాదన వినిపిస్తోంది. ప్రభుత్వం వారికి నమ్మకం కలిగేలా హామీ ఇస్తే తప్ప కొత్త ప్రాజెక్టులు పట్టాలపైకి వచ్చే అవకాశం లేదనే వాదన వినిపిస్తోంది.

నకిలీ డీలర్లదే హవా!

... 5వ పేజీ తరువాయి

ఎం.రవిప్రసాద్, అతని భార్య వెంకట రమణమ్మగా వెబ్‌సైట్‌లో ఉంటే నామినీగా వేరే వ్యక్తి ఫొటో ఉంది. నంబరు 0386232, 243, డిపోలకు ఫొటోయే లేదు. స్వయంశక్తి సంఘాలు నిర్వహించే డిపోలకు కొన్ని చోట్ల ఫొటోలుండగా మరికొన్నిచోట్ల కళాసీల ఫొటోలున్నాయి. వన్ టౌన్ ఏరియా నంబరు 0386252 డిపోను స్వయంశక్తి సంఘం నిర్వహిస్తోంది. వెబ్‌సైట్‌లో సంఘం అధ్యక్షురాలి హోదాలో కోడూరు అప్పలరత్నం (వైసీపీ కార్పొరేటర్) ఫొటో ఉంది. కార్పొరేటర్‌గా ఎన్నికైన తరువాత డిపో నిర్వహణ తప్పించాలి. కానీ ఇప్పటి వరకు ఆమె పేరు వెబ్‌సైట్‌లో ఉండడం పౌరసరఫరాల శాఖ అవినీతికి అద్దంపడుతోంది.

నకిలీ డీలర్లకు అధికారులతో వ్యక్తిగత పరిచయాలున్నాయి. ఒరిజినల్ డీలరు నుంచి లీజుకు తీసుకోవడం/అనధికారికంగా కొనుగోలు చేసిన తరువాత నకిలీ డీలరు ఆధార్ నంబరును అథంటికేషన్ రిజిస్టర్‌లో నమోదు చేస్తారు. తరువాత ఆన్‌లైన్‌లో ఆధార్ నంబరు పొందుపరుస్తారు. కానీ సరకులు విడిపించి, విక్రయించే వరకు నకిలీ డీలరే తన ఆధార్‌నంబరుతో బయోమెట్రిక్ వేస్తున్నారు. ఈ వ్యవహారం చెకింగ్ ఇన్‌స్పెక్టర్లకు తెలుసు. కానీ పట్టించుకోవడం లేదు. నకిలీ డీలర్ల పేర్లు, ఆధార్ నంబర్లు మార్చే వ్యవహారం జిల్లా పౌరసరఫరాల శాఖ కేంద్రంగానే జరుగుతోందని కొందరు డీలర్లే ఆరోపిస్తున్నారు. ఇసుకతోట ప్రాంతంలో ఒక డీలరుపై 6-ఎ కేసు నమోదైన తరువాత విదేశాలకు వెళ్లిపోయారని సమాచారం. నామినీ తీసుకున్న అతని తండ్రే (ఈయనకు ఒక డిపో ఉంది) ఆ డిపో నడుపుతున్నారు. గాజువాక, వన్‌టౌన్ ఏరియాలో నకిలీలదే పైచేయని ఓ డీలరు ఆరోపించారు. శ్రీహరిపురం ప్రాంతంలో ఒకే వ్యక్తి నాలుగు డిపోలు నడుపుతున్నట్టు వచ్చిన ఫిర్యాదులపై జాయింట్ కలెక్టర్ విచారణకు ఆదేశించిన తరువాత కూడాపౌరసరఫరాలశాఖఅధికారుల తీరులో మార్పు కనిపించలేదనే విమర్శలు వినిపిస్తున్నాయి.

ఘనంగా పొట్టి శ్రీరాములు జయంతి



డ్రోన్‌ను ఆవిష్కరిస్తున్న కమాండెంట్ మురళీకృష్ణ తదితరులు

కొమ్మాది, మార్చి 16 (ఆంధ్రజ్యోతి): ఆంధ్ర రాష్ట్ర సాధనకు ప్రాణాలు అర్పించిన అమరజీవి పొట్టి శ్రీరాములు చిరస్మరణీయులని కమాండెంట్ కె.వి.మురళీకృష్ణ శ్లాఘించారు. పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా బక్కన్నపాలెం 16వ పోలీస్ బెటాలియన్‌లో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మహాత్మాగాంధీ బోధించిన సత్యం, ధర్మం, అహింస, హరిజనోద్ధరణ ఆశయాల కోసం అనునిత్యం పరితపించిన వ్యక్తి అని కొనియాడారు. అనంతరం ఎస్.డి.ఆర్.ఎఫ్.కు అత్యవసర సమయంలో ఆహారం, ఔషధాల సరఫరా కోసం పది కేజీల బరువును కిలోమీటరున్నర దూరం వరకు తీసుకుపోగల డ్రోన్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కమాండెంట్ సి.హెచ్.పద్మనాభరాజు, అసిస్టెంట్ కమాండెంట్‌లు వి.నారాయణరావు, ఆర్.ఐ.లు, ఆర్.ఎస్.ఐ.లు బెటాలియన్ సిబ్బంది పాల్గొన్నారు.

అలరించిన శాస్త్రీయ నృత్యాలు



చిన్నారుల నృత్య భంగిమ

మధురవాడ, మార్చి 16 (ఆంధ్రజ్యోతి): వారాంతపు వినోద కార్యక్రమాల్లో భాగంగా మధురవాడ శిల్పారామంలో ఆదివారం నగరానికి చెందిన మాక్ డ్యాన్స్ స్టుడియో కళాకారులు ప్రదర్శించిన శాస్త్రీయ నృత్యాలు ప్రేక్షకులను ఆద్యంతం అలరించాయి. మహాగణపతిం మనసా స్మరామి కీర్తనతో మొదలైన ఈ కార్యక్రమంలో అయిగిరినందిని..జయ జనార్ధనా కృష్ణా.. ఒకపరికొకపరి వయ్యారమా..భజగోవిందం..భజగోవిందం..అలరులుకురియగా..తదితర అన్నమాచార్య కీర్తనలకు కళాకారులు నృత్యప్రదర్శన చేశారు. బి.అన్నపూర్ణ నృత్యదర్శకత్వంలో చైత్ర, హారిక, గాయత్రి, మనోజ్ఞ, లోహిత, లక్ష్మీప్రణతి, ఈశ్వరి, దీపిక పాల్గొన్నారు.

అప్పన్నకు వైభవంగా స్వర్ణ పుష్పార్చన



స్వర్ణ తులసీదళాల నడుమ స్వామివారు

సింహాచలం, మార్చి 16 (ఆంధ్రజ్యోతి): వరాహలక్ష్మీనృసింహస్వామికి వైభవంగా స్వర్ణ సంపెంగల పుష్పార్చన నిర్వహించారు. ఆదివారం వేకువజామున సుప్రభాతసేవతో స్వామివారిని మేల్కొలిపి ప్రభాతారాధనలను యధావిధిగా పూర్తిచేశారు. ఉత్సవమూర్తి గోవిందరాజస్వామిని ఉభయ దేవేరులతో ప్రత్యేక వేదికపై ఉంచారు. ఆలయంలో భద్రపరచిన స్వర్ణ సంపెంగలను తీసి భక్తులచే స్పృశింపజేసి బేడామండపంలో ప్రదక్షిణ జరిపారు. ఉత్సవమూర్తి గోవిందరాజస్వామిని ఉభయ దేవేరులతో స్వర్ణాభరణాలతో శోభాయమానంగా అలంకరించి ప్రత్యేక వేదికపై ఉంచారు. స్థానాచార్యులు డా.టి.పి. రాజగోపాల్ పర్యవేక్షణలో అర్చకులు నారసింహ అష్టోత్తర శతనామార్చన పఠిస్తూ ప్రతినామానికి ఒకటి చొప్పున స్వర్ణ సంపెంగలతో పూజలు చేశారు.



గండి బాబ్జీని సత్కరిస్తున్న నాయకులు, కార్యకర్తలు

దేవాలయం.. పార్టీ కార్యాలయం

మాజీ ఎమ్మెల్యే, టీడీపీ 'పెందుర్తి' ఇన్‌చార్జి గండి బాబ్జీ

పెందుర్తి, మార్చి 16 (ఆంధ్రజ్యోతి): ప్రజలకు అందుబాటులో ఉండేందుకు కార్యాలయాన్ని తాను దేవాలయంగా భావిస్తానని మాజీ ఎమ్మెల్యే, టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి గండి బాబ్జీ అన్నారు. పెందుర్తి సాధూ మఠం రోడ్డు సమీపంలో నూతనంగా నిర్మించిన టీడీపీ కార్యాలయాన్ని ఆదివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా గండి బాబ్జీ మాట్లాడుతూ ఇక్కడి పార్టీ కార్యాలయంలో కార్యకర్తలకు నిరంతరం అందుబాటులో ఉంటానని, ప్రజా సమస్యల పరిష్కారానికి అధికారులు తగిన చర్యలు చేపట్టేలా చూస్తానన్నారు. ప్రజలు సమస్యతో వస్తే వాటి పరిష్కారానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సంక్షేమం, అభివృద్ధి మేళవింపుతో ప్రజారంజక పాలనను అందిస్తున్నారన్నారు. యువనేత మంత్రి లోకేశ్ యువతకు భరోసా కల్పించేలా ఉపాధి అవకాశాలను సృష్టిస్తున్నారన్నారు. అనంతరం టీడీపీ కార్యకర్తలు గండి బాబ్జీని ఘనంగా సత్కరించారు. తొలుత బాబ్జీ తనయుడు, యువ నాయకుడు గండి వంశీ టీడీపీ కార్యకర్తలతో సమావేశమై పార్టీ బలోపేతంపై చర్చించారు. కార్యక్రమంలో జీవీఎంసీ టీడీపీ ఫ్లోర్ లీడర్ పీలా శ్రీనివాసరావు, 'దక్షిణ' ఇన్‌చార్జి సీతంరాజు సుధాకర్, కార్పొరేటర్లు సేనాపతి శంకరరావు, బల్ల రాంబాబు, మాజీ జెడ్పీటీసీ రెడ్డి నారాయణరావు, నాయకులు ఎ.అప్పలనాయుడు, వి.పరమేశ్వరరావు, అజయ్, మధు, తదితరులు పాల్గొన్నారు.

టీఎన్‌టీయూసీలో చేరిక

ఉక్కుటౌన్‌షిప్, మార్చి 16 (ఆంధ్రజ్యోతి): టీఎన్‌టీయూసీ స్టీల్‌ప్లాంట్ యూనియన్‌లో ఆదివారం పలువురు కార్మికులు చేరారు. గాజువాకలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు యూనియన్‌లో చేరిన వారికి కండువాలు వేసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్లాంటులో టీఎన్‌టీయూసీ బలోపేతానికి అందరూ కృషి చేయాలని ఆకాంక్షించారు. కార్మిక సంక్షేమమే ప్రధాన లక్ష్యంగా తెలుగుదేశం ముందుకు సాగుతుందన్నారు. కార్యక్రమంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి నమ్మి సింహాద్రి, నాయకులు జి.ఆంజనేయులు, యువతేజ, కుటుంబరావు, నాయుడు, అప్పారావు, రఘుప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

సినిమా గైడ్

- **శబ్దం :** సంగం, శారద, కిన్నెర, శ్రీలక్ష్మీనరసింహ- 2 (104 ఏరియా), సౌజన్య (గోపాలపట్నం), శ్రీకన్య (గాజువాక),
- **మజాకా :** శ్రీ వెంకటేశ్వర-1, రమాదేవి, శ్రీరామ, గోకుల్, కామేశ్వరి, ఊర్వశి (కంచరపాలెం), మౌర్య (గోపాలపట్నం), మోహిని (గాజువాక), అన్నపూర్ణ (కూర్మన్నపాలెం), లిఖిత (శ్రీహరిపురం),
- **డ్రాగన్:** జగదాంబ, శ్రీకన్య, శ్రీలక్ష్మీనరసింహ-1 (104 ఏరియా), సుకన్య (గోపాలపట్నం), నటరాజ్-1 (పెందుర్తి),
- **తండేల్ :** శ్రీవెంకటేశ్వర, శ్రీలీలామహల్, నరసింహ (గోపాలపట్నం), అరుణ (పెదగంట్యాడ)
- **సంక్రాంతికి వస్తున్నాం :** మెలోడి, జగదాంబ, కాంతి, శ్రీనరసింహ (గోపాలపట్నం), లిఖిత (శ్రీహరిపురం), తాతా, రాములమ్మ (తగరపువలస)
- **డాకు మహారాజ్ :** శరత్, మోహిని కాంప్లెక్స్, శ్రీకన్య హెవెన్ (గాజువాక), గణేష్, సప్తగిరి (తగరపువలస)
- **గేమ్ ఛేంజర్ :** మెలోడి, సంగం, కామేశ్వరి, కన్య కాంప్లెక్స్, మోహిని కాంప్లెక్స్ (గాజువాక), సీతారామయ్య (పరవాడ), నటరాజ్-2 (పెందుర్తి) రాములమ్మ (తగరపువలస)

రైతు బజార్‌లో ధరలు (కిలో)

ఉల్లిపాయలు 23, టమాటా 15, వంకాయలు (తెలుపు) 40, వంకాయలు (నలుపు) 40, బెండకాయలు 40, పచ్చిమిర్చి 28, కాకరకాయలు 42, బీరకాయలు 54, ఆనపకాయ 20, కాలీఫ్లవర్ 20, క్యాబేజీ 12, క్యారెట్ 27 దొండకాయలు 38, బంగాళదుంపలు 16, అరటికాయ (పె)8, అల్లం (పాతది) 50, బరబాటి 38, ముల్లంగి 22, మునక్కాడలు (కిలో) 50, నిమ్మకాయలు (కిలో) 100, బద్దచిక్కుడు 48, దోసకాయలు 28, వెల్లుల్లి (పెద్దవి) 100, కొబ్బరికాయ (పెద్దది) 25, బీన్స్ (పెన్సిల్) 52, కీరదోస 26, కాప్సికమ్ 40, పొట్లకాయ (పెద్దది) 28, చేమదుంపలు 40 చిలగడదుంపలు 40, కంద 64, దేముడుచిక్కుడు 64, గోరు చిక్కుడు 38, కూరపెండలం 26, బ్రకోలి 45, నూల్‌కోల్ 30, పనసపొట్టు 200, కొండసిరి 100, కరివేపాకు (కిలో) 60, కొత్తిమీర (పెద్ద కట్ట) 15, పుదీన (కట్ట) 3, చుక్కకూర (కట్ట) 3, పాల కూర (కట్ట) 3, తోటకూర (కట్ట) 3, మామిడికాయలు 90, బూడిద గుమ్మడికాయ 30, కర్రపెండలం 22, మామిడి అల్లం 64, బొప్పాయి 42, జామకాయలు (కిలో) 60.

కోడిగుడ్లు (నెక్)	
(వంద - రూ.లలో)	
విశాఖపట్నం	405
విజయనగరం	409
శ్రీకాకుళం	409

చికెన్ ధరలు	
బ్యాగ్	
రైతు ధర	75
లైవ్ ధర	95
విత్ స్కిన్	160
స్కిన్‌లెస్	170

అమరజీవి పొట్టి శ్రీరాములుకు నివాళి

గాజువాక, మార్చి 16 (ఆంధ్రజ్యోతి): ఉమ్మడి తెలుగు రాష్ట్ర సాధకులు అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతిని ఆదివారం గాజువాక వాసవీ ఆర్యవైశ్య కల్యాణ మండపంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పొట్టి శ్రీరాములు విగ్రహానికి సంఘ ప్రతినిధులు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్ర సాధన కోసం ప్రాణ త్యాగం చేసిన మహనీయుడు పొట్టి శ్రీరాములు అని కొనియాడారు. కార్యక్రమంలో వాసవీ సేవా ట్రస్టు గౌరవ సలహాదారు కులుకూరి మంగరాజు, కేసారపు శ్రీను రమేశ్, ప్రతినిధులు నాగేశ్వరరావు, రాజశేఖర్, వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.



వడ్లపూడిలో పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ఆర్యవైశ్యులు

కూర్మన్నపాలెం: అమరజీవీ పొట్టి శ్రీరాములు జయంతిని వడ్లపూడిలోలోని కల్యాణ మండపంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఏపీ ఆర్యవైశ్య మహాసభ హెల్త్ అండ్ మెడికల్ ఛైర్మన్ కారుమూరి మహేశ్ సంఘ సభ్యులతో కలిసి శ్రీరాములు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించినందుకు గాను సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. ఆంధ్ర రాష్ట్ర అవతరణ కోసం 58 రోజుల పాటు నిరాహార దీక్షలు చేసి, తన ప్రాణాలను తృణప్రాయంగా విడిచిపెట్టి ఆంధ్రుల మనసుల్లో శ్రీరాములు అమరజీవిగా నిలిచారన్నారు. కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు ములుకూరి వెంకటరమణ, కె.మధుసూధన శెట్టి, రాజేశ్, ఎం.లింగేశ్వరరావు, వెంకటరావు, వీర్రాజు, రామకృష్ణ, శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

అగనంపూడి: ఇక్కడి సత్రం జంక్షన్‌లో మహాత్మా గాంధీ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాముల జయంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి సంస్థ అధ్యక్షుడు చిత్తా రామారావు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ఏర్పాటుకు పొట్టి శ్రీరాములు ఆమరణ దీక్ష చేసి తన ప్రాణాలను సైతం త్యాగం చేశారని గుర్తుచేశారు. ఆయన ఆశయ సాధనకు నేటి యువత కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో స్థానిక స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు రామకృష్ణ, నూకరాజు, కృష్ణ రాజు, అప్పారావు, లక్ష్మణ్, గౌతమ్ తదితరులు పాల్గొన్నారు. అలాగే వాసవి క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక జూనియర్ కళాశాల ప్రాంగణంలో గల పొట్టి శ్రీరాముల విగ్రహానికి పాలాభిషేకం చేశారు.

'పెందుర్తి'లో పది పరీక్షలకు పటిష్ఠ ఏర్పాట్లు

» 3,156 మంది విద్యార్థులు.. 14 కేంద్రాలు

పెందుర్తి, మార్చి 16 (ఆంధ్రజ్యోతి): మండలంలో సోమవారం నుంచి ప్రారంభం కానున్న పదో తరగతి పరీక్షల నిర్వహణకు విద్యాశాఖ అధికారులు పటిష్ఠ ఏర్పాట్లు చేశారు. గత ఏడాది అరకొర వసతుల మధ్యే విద్యార్థులు పరీక్షలు రాయడంతో ఈసారి ఆ పరిస్థితి రానివ్వబోమని అధికారులు పేర్కొంటున్నారు. ఈ ఏడాది మండలంలో 3,156 మంది టెన్త్ పరీక్షలకు హాజరు కానుండడంతో 14 కేంద్రాలను సిద్ధం చేశారు. బాలాజీ ఇంగ్లిష్ మీడియం స్కూల్ (గోపాలపట్నం), జెడ్పీ ఉన్నత పాఠశాల (నరవ), పురుషోత్తపురంలోని మహతి స్కూల్, సరిపల్లి జడ్పీ హైస్కూల్, పెందుర్తిలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలతో పాటు చైతన్య స్కూల్, నవ్యవికాశ్ స్కూల్, నారాయణ స్కూల్, జెడ్పీ హైస్కూల్ (పాత పెందుర్తి), వేపగుంట జడ్పీ హైస్కూల్, గుర్రంపాలెం జెడ్పీ హైస్కూల్, సుజాతనగర్‌లోని రవీంద్రభారతి పాఠశాల, కోట నరవలోని జామియా ఇస్లామి స్కూళ్లలో పరీక్షల నిర్వహణకు సంబంధించి అన్ని మౌలిక వసతులను కల్పించారు. కొన్ని పరీక్ష కేంద్రాల్లో తగినన్నీ బెంచీలు లేకపోవడంతో వాటిని తెప్పించడంతో పాటు ఫ్యాన్లు బిగించారు.



గోపాలపట్నం జడ్పీ హైస్కూల్‌ను సందర్శించిన జిల్లా పరీక్షల అధికారి దేవానందరెడ్డి, తదితరులు



కణితి జడ్పీ హైస్కూల్‌లోని ఓ తరగతి గదిలో బెంచ్‌లపై నంబర్లు రాస్తున్న సిబ్బంది

గోపాలపట్నం: ఇక్కడి జిల్లా పరిషత్ హైస్కూల్‌లో పదో తరగతి పరీక్షల నిర్వహణకు సంబంధించి చేసిన ఏర్పాట్లను జిల్లా పరీక్షల అధికారి దేవానందరెడ్డి, జిల్లా విద్యాశాఖాధికారి ఎన్.ప్రేమ్‌కుమార్‌లు ఆది వారం పరిశీలించారు. పరీక్ష కేంద్రంలోని ఏర్పాట్లపై వారు సంతృప్తి వ్యక్తం చేశారు. పరీక్షలు సజావుగా జరిగేలా జాగ్రత్తలు పాటించాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో డిప్యూటీ డీఈవో సోమేశ్వరరావు, ఎస్.మురళి, చీఫ్ సూపరింటెండెంట్ కె.ప్రసాద్, డీవో శైలజ, బేగం, హైస్కూల్ హెచ్ఎం వేణుగోపాల్, తదితరులు పాల్గొన్నారు.

గాజువాక: గాజువాక పారిశ్రామిక ప్రాంతంలో సోమవారం నుంచి ప్రారంభం కానున్న పదో తరగతి పరీక్షలకు సంబంధించి అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. గాజువాక పోలీస్ స్టేషన్ పరిధిలో 15, దువ్వాడ పరిధిలో ఐదు, స్టీల్‌ప్లాంట్ స్టేషన్ పరిధిలో ఒక సెంటర్ చొప్పున మొత్తం 21 కేంద్రాల్లో పరీక్షలు జరగనున్నాయి. ఆయా కేంద్రాల్లో సుమారు ఐదు వేల మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. ఆయా పరీక్ష కేంద్రాల్లో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు మౌలిక సదుపాయాలు కల్పించారు. అన్ని కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందని సౌత్ ఏసీపీ టి.త్రినాథ్ తెలిపారు.

కూర్మన్నపాలెం: పదో తరగతి పరీక్షలకు సంబంధించి కణితి జడ్పీ హైస్కూల్‌లో 11 పాఠశాలలకు చెందిన 225 మంది విద్యార్థులు హాజరు కానున్నందున 10 గదులను సిద్ధం చేశారు. రోజూ ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12.45 గంటల వరకు పరీక్షలు జరుగుతాయని, విద్యార్థులను ఎనిమి దిన్నర నుంచే పరీక్ష కేంద్రంలోకి అనుమతించడం జరుగుతుందని హైస్కూల్ హెచ్ఎం బి.సూర్యప్రకాశ్ తెలిపారు.

అగనంపూడి: ఇక్కడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం నుంచి ప్రారంభం కానున్న పదో తరగతి పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి చేసినట్టు చీఫ్ సూపరింటెంటెంట్ ప్రమీల తెలిపారు. ఈ కేంద్రంలో 166 మంది విద్యార్థులు పరీక్షలు రాసేందుకు గాను 7 గదులను కేటాయించామన్నారు. ప్రతి గదిలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయడంతో పాటు విద్యార్థులు ఇబ్బందులు పడకుండా మౌలిక వసతులు కల్పించామన్నారు. విద్యార్థులందరూ హాల్ టికెట్లతో అరగంట ముందుగానే చేరుకోవాలని సూచించారు.

బుద్ధి మాంద్యం విద్యార్థికి స్క్రైబ్ ఏర్పాటు

కృతజ్ఞతలు తెలిపిన విద్యార్థి, తల్లిదండ్రులు

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

మల్కాపురం, మార్చి 16 (ఆంధ్రజ్యోతి): బుద్ధిమాంద్యం గల పదో తరగతి విద్యార్థి వడ్డాది గోవింద్‌కు స్క్రైబ్‌ను ఇవ్వడానికి జిల్లా విద్యాశాఖ అధికారులు ఇవ్వడం పట్ల తల్లిదండ్రులు ఎమ్మెల్యే గణబాబుకు, సంబంధిత అధికారులకు, 'ఆంధ్రజ్యోతి'కి కృతజ్ఞతలు తెలిపారు. ఆదివారం 'ఆంధ్రజ్యోతి'లో ప్రచురితమైన 'బుద్ధిమాంద్యం విద్యర్థి మనోవేదన' శీర్షికతో ప్రచురితమైన కథనానికి విద్యాశాఖ అధికారులు స్పందించారు. అలాగే పశ్చిమ ఎమ్మెల్యే పి.గణబాబు కూడా ఆర్జేడీకి ఫోన్ చేసి సదరు విద్యార్థికి సహకరించాలని సూచించారు. ఈ నేపథ్యంలో సమగ్రశిక్ష ఎస్పీడీ బి.శ్రీనివాసరావు ఆదేశాల మేరకు ఆర్జేడీ బి.వి జయభాస్కర్ మల్కాపురం జీవీఎంసీ ఉన్నత పాఠశాల హెచ్ఎం అరుణకు ఫోన్ చేసి గోవింద్‌కు స్క్రైబ్ ఇచ్చేందుకు అంగీకరించినట్టు వెంటనే విద్యార్థి తల్లిదండ్రులకు సమాచారం అందించాలన్నారు. ఈ మేరకు హెచ్ఎం విద్యార్థి తల్లిదండ్రులకు ఫోన్ చేసి వెంటనే పాత పోస్టాఫీసు వద్దనున్న క్వీన్ మేరీస్ పాఠశాలకు గోవింద్‌ను తీసుకువెళ్లాలన్నారు. దీంతో వారు ఆ పాఠశాలకు వెళ్లగా.. గోవింద్‌ను పరిశీలించిన అధికారులు స్క్రైబ్‌కు అనుమతించారు. ఈ విషయాన్ని మళ్లీ హెచ్ఎంకు తెలియజేయడంతో ఆమె తమ పాఠశాలలో తొమ్మిదో తరగతి చదువుతున్న విద్యార్థిని స్క్రైబ్‌గా ఇవ్వడానికి నిర్ణయించారు. తమతో పాటు కుమారుడు గోవింద్ ఆవేదన గురించి 'ఆంధ్రజ్యోతి'లో కథనాన్ని ప్రచురించడం పట్ల తల్లిదండ్రులు, సదరు విద్యార్థి కృతజ్ఞతలు తెలిపారు.

క్రీడాకారులకు అభినందనలు

గాజువాక, మార్చి 16 (ఆంధ్రజ్యోతి): క్రీడాకారులకు సమాజంలో మంచి గౌరవం లభిస్తుందని బీజేపీ గాజువాక నియోజకవర్గ కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు అన్నారు. జాతీయ స్థాయి యూనివర్సిటీల కిక్ బాక్సింగ్ పోటీల్లో పాల్గొనబోతున్న క్రీడాకారులను ఆదివారం గాజువాకలోని పార్టీ కార్యాలయంలో ఆయన అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 20 నుంచి 25వ తేదీ వరకు ఉత్తరప్రదేశ్‌లో జరగనున్న పోటీల్లో క్రీడాకారులు మంచి ప్రతిభను కనబరిచి పతకాలను సాధించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో కిక్ బాక్సింగ్ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గంటా నూకరాజు, కోచ్, రాష్ట్ర కార్యదర్శి ప్రవీణ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

నూకాంబిక ఆలయంలో చోరీ

హుండీతో పాటు రెండు కిలోల వెండి ఆభరణాలతో ఉడాయించిన దుండగులు

పెందుర్తి, మార్చి 16 (ఆంధ్రజ్యోతి): మండలంలోని గుర్రమ్మపాలెం పంచాయతీ పరిధి అక్కిరెడ్డిపాలెంలో నూకాంబిక ఆలయంలో చోరీ జరిగింది. ఆదివారం ఉదయం ఆలయ పూజారి గుడి తలుపులు తెరిచి చూడగా హుండీ కనిపించలేదు. అలాగే అమ్మవారి అలంకరణ కోసం భద్రపరిచిన వెండి ఆభరణాలు మాయమాయ్యాయి. ఈ మేరకు సర్పంచ్ ఉగ్గిన గోవింద రాజు ఆదివారం పెందుర్తి పోలీసులకు ఫిర్యాదు చేశారు. హుండీలో సుమారు రూ. 40 వేల నగదు ఉండవచ్చని, వెండి ఆభరణాలు రెండు కిలోల వరకు ఉంటాయని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ మేరకు సీఐ సతీశ్‌కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

తాటిపూడిలో 200 ఎకరాల్లో భూ మాత సరికొత్త వెంచర్

సాగర్‌నగర్, మార్చి 16 (ఆంధ్రజ్యోతి): భూమాత గ్రూప్, ఎస్‌వీఎన్ గ్రూప్ సంయుక్తంగా తాటిపూడిలో 200 ఎకరాల్లో వేసిన ప్రతిష్ఠాత్మకమైన నూతన వెంచర్ భూమాతాస్ ఎస్‌వీఎన్ స్వప్నలోక్ బ్రోచర్‌ను రుషికొండ సాయిప్రియా రిసార్ట్స్‌లో ఆదివారం రాత్రి విడుదల చేశారు. ఈ సందర్భంగా భూమాత మేనేజింగ్ డైరెక్టర్ తాళ్లూరి పూర్ణచంద్రరావు, ఎస్‌విఎన్‌గ్రూప్ ఛైర్మన్ శ్రీనివాసు మాట్లాడుతూ ఈ వెంచర్ విజయనగరం జిల్లా తాటిపూడి వద్ద సుమారు 200 ఎకరాలలో 5 విడతలలో 1650 ప్లాట్స్ వుడా వారి అనుమతులతో అందరికీ అందుబాటు ధరలతో విడుదల చేశామన్నారు.



భూమాతాస్ ఎస్‌విఎల్ స్వప్నలోక్ బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న మేనేజింగ్ డైరెక్టర్ తాళ్లూరి పూర్ణచంద్రరావు, ఎస్‌వీఎన్ గ్రూప్ ఛైర్మన్ శ్రీనివాస్, తదితరులు

ఈ వెంచర్ ఇంతవరకు రియల్ ఎస్టేట్ చరిత్రలో ఎవ్వరూ ఇవ్వని సౌకర్యాలు, క్లబ్ హౌస్, ఈత కొలను సదుపాయాలు ఉన్నట్లు వెల్లడించారు. ఈ వెంచర్ పూర్తిగా ఒక థీమ్ ప్రీమియం రెసిడెన్షియల్ మెగా ప్రాజెక్ట్‌గాను కస్టమర్లకు విశ్రాంతి, వినోదం ఇచ్చే భారీ రెసిడెన్షియల్ ప్రాజెక్ట్‌గా అభివృద్ధి పరుస్తున్నట్లు తెలిపారు. ఇటువంటి ప్రాజెక్ట్ ఆంధ్రప్రదేశ్‌లో మొదటిదన్నారు. ఈ వెంచర్‌లో ప్రతిష్టాత్మకంగా ప్రపంచంలో సెవెన్ వండర్స్ తాళూరు కళాకృతులు కస్టమర్స్ సందర్శన కోసం రిసార్ట్ సౌకర్యాలతో పెట్టడం వలన ఈ స్వప్నలోక్ ప్రాజెక్ట్‌కు విశేష ఆదరణ వస్తుందని వారు పేర్కొన్నారు. వెంచర్ సమీపంలో ప్రభుత్వం ఇప్పటికే తాటిపూడి రిజర్వాయర్‌ను టూరిజం స్పాట్‌గా చేయదలచి బోటుషికార్ నిర్వహిస్తోందన్నారు. త్వరలో 200 ఎకరాల్లో హెలికాప్టర్ ద్వారా హెలీటూరిజం ప్రారంభించడానికి సన్నాహాలు జరుగుతున్నాయన్నారు. వెంచర్‌కు సమీపంలో 500 ఎకరాల్లో జిందాల్ కంపెనీ టూరిజం స్పాట్‌గా చేయడానికి రాష్ట్రప్రభుత్వంతో సంప్రదింపులు జరుపుతోందన్నారు. ఈ వెంచర్ సమీపంలో 4 వరుసల్లో హైవే పనులు త్వరలో ప్రారంభం కానున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమానికి సుమారు 1500 మంది మార్కెటింగ్ సభ్యులు విచ్చేశారు. డైరక్టర్ తాళ్ళూరి శివాజి, కిరణ్ శంకర్, గోపాల్, కార్తీక్, కౌశిక్, సాయిప్రియా రిసార్ట్స్ ఎండీ డీఆర్‌కే ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

కాలుష్యంపై సీపీఐ ఆందోళన

గాజువాక, మార్చి 16 (ఆంధ్రజ్యోతి): గంగవరం పోర్టు నుంచి వచ్చే కాలుష్యాన్ని నివారించాలని, ప్రజల ప్రాణాలను కాపాడాలని డిమాండ్ చేస్తూ సీపీఐ నాయకులు ఆదివారం గాజువాక వై-జంక్షన్ వద్ద ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి ఎం.జగ్గునాయుడు మాట్లాడుతూ గంగవరం పోర్టు కాలుష్యం వల్ల సుమారు 20 ప్రాంతాల ప్రజలు తీవ్ర అనారోగ్యానికి గురవుతున్నారన్నారు. అధిక బొగ్గు లోడ్లతో లారీలు రాకపోకలు సాగిస్తున్నాయని, ఈక్రమంలో రోడ్డు మొత్తం దుమ్ము, ధూళితో నిండిపోతుందని పేర్కొన్నారు. కాలుష్య నివారణకు రాష్ట్ర ప్రభుత్వం తగిన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు రమణ, లోకేశ్, శ్రీదేవి, అప్పారావు, సూరిబాబు, తదితరులు పాల్గొన్నారు.

మండు వేసవిలో మంచు సొగసులు



కోటనరవ శివారులో..

కొద్ది రోజులుగా ఉదయం 9 గంటల నుంచే భానుడు తన ప్రతాపాన్ని చూపిసున్నప్పటికీ 88, 89 వార్డుల పరిధిలోని నరవ, కొత్తపాలెం శివారు ప్రాంతాల్లో ఉదయం 7 గంటలు దాటినా దట్టంగా మంచు కురుస్తూనే ఉంటుంది. మండు వేసవిలో సైతం మంచు కురుస్తుండడంతో ఈ ప్రాంతంలో వాకింగ్



కొత్తపాలెంలో..

వెళ్లే వారందరూ వినూత్న అనుభూతికి గురవుతున్నారు. (ఆంధ్రజ్యోతి/గోపాలపట్నం)

సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను వాడొద్దు

ఆటోనగర్, మార్చి 16 (ఆంధ్రజ్యోతి): సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను ప్రజలెవరూ వినియోగించవద్దని 87వ వార్డు కార్పొరేటర్ బొండా జగన్ కోరారు. వార్డు పరిధిలోని వడ్లపూడిలో ఆదివారం నిర్వహించిన స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ అందరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ప్రజల ఆరోగ్యంపై తీవ్ర దుష్ప్రభావాలను చూపుతున్న నిషేధిత ప్లాస్టిక్ వినియోగానికి దూరంగా ఉందామని, పూర్తిగా స్వస్తి పలుకుదామని ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ఎలక్ట్రికల్ ఏఈ వీర్రాజు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ అప్పారావు, వర్డ్ రాంబాబు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



హెల్త్ ఎరీనాలో దుప్పి కూన మృతి

ఎంవీపీ కాలనీ, మార్చి 16 (ఆంధ్రజ్యోతి) : వుడా హెల్త్ ఎరీనాలో దుప్పి కూన ఒకటి మృతి చెందింది. అప్పుఘర్ నుంచి హనుమంతువాక వరకూ కైలాసగిరి కొండవాలు ప్రాంతంలో ఆదివారం ఉదయం దుప్పి కళేబరం కనిపించడంతో స్థానికులు అటవీ అధికారులకు సమాచారం అందించారు. సుమారు ఏడాది వయసున్న ఈ జింక జంతువుల దాడిలో మృతి చెంది ఉండవచ్చని భావిస్తున్నారు. కుక్కలు ఈ ప్రాంతంలో ఎక్కువగా సంచరిస్తుంటాయి. దారి తప్పి ఇటు వచ్చిన జింకపై కుక్కలు దాడి చేసి ఉండవచ్చని, పాదచారులు రావడంతో కుక్కలు పారిపోయి ఉండవచ్చని భావిస్తున్నారు. అటవీ సిబ్బంది దుప్పి కళేబరాన్ని స్వాధీనం చేసుకున్నారు.

కత్తితో దాడి చేసి పరారీ

వ్యక్తికి తీవ్ర గాయాలు

విశాఖపట్నం, మార్చి 16 (ఆంధ్రజ్యోతి): ద్వారకా పోలీసు స్టేషన్ పరిధిలోని ఒక డార్మెటరీలో ఉంటున్న వ్యక్తిపై అక్కడే ఉంటున్న మరో వ్యక్తి కత్తితో దాడి చేసి గాయపరిచాడు. నిందితుడు పారిపోయాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కైలాసపురంలోని సూరిబాబునగర్‌లో నివాసం ఉంటున్న ఉమ్మిడి రాజేష్ స్విగ్గీలో డెలివరీ బాయ్‌గా పనిచేస్తున్నాడు. ఈ క్రమంలో రాత్రి ఆలస్యం అవుతుండటంతో ఆర్టీసీ కాంప్లెక్స్ ఎదురుగా గల లలిత జ్యోతి డార్మెటరీలో ఉండిపోయేవాడు. రాజేష్‌కు అక్కడ ప్రసాద్ అనే వ్యక్తితో పరిచయం ఏర్పడింది. రాజేష్ స్నేహితులైన ఆకాష్, సాయిలు 14న రాత్రి సాయిరామ్ రెసిడెన్సిలో ఉన్నామని, తమతో కలిసి పార్టీకి రావాలని పిలిచారు. దీంతో రాజేష్ అక్కడికి వెళ్లాడు. కొద్ది సేపటి తరువాత అక్కడికి ప్రసాద్ చేరుకున్నాడు. వీరు పార్టీ ముగించుకొని వచ్చినప్పుడు రాజేష్ మొబైల్ కనిపించలేదు. దీంతో అందరినీ వాకబు చేసేసరికి ప్రసాద్ మొబైల్ ఫోను తీసుకొని పారిపోయి రోడ్డుపై విసిరేశాడు. రాజేష్ కోపంతో ప్రసాద్ చెంపపై కొట్టాడు. వారి మధ్య వివాదం జరుగుతున్న నేపథ్యంలో ప్రసాద్ తన జేబులో నుంచి కత్తి తీసి రాజేష్ మీదకు దాడికి ప్రయత్నించాడు. రాజేష్ తప్పించుకొని వెళ్లిపోయాడు. శనివారం అర్ధరాత్రి దాటాక రాజేష్ డార్మెటరీకి వెళ్లాడు. లోనికి ప్రవేశించిన రాజేష్‌పై ఒక్కసారిగా ప్రసాద్ కత్తితో దాడి చేశాడు. రాజేష్ కుడివైపు ఛాతిపై, పొట్ట కింది ప్రాంతం, వీపు, చేతి వేలిపై పొడిచి గాయపరిచాడు. దీంతో రాజేష్ ద్వారకా పోలీసులకు ఆదివారం ఫిర్యాదు చేశాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు సీఐ రమణ కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు.

కొత్తవలస-కొరాపుట్ లైనులో డీఆర్‌ఎం తనిఖీలు



పనులను తనిఖీ చేస్తున్న డీఆర్‌ఎం బొహ్రా

విశాఖపట్నం, మార్చి 16 (ఆంధ్రజ్యోతి): వాల్తేరు డివిజన్ పరిధిలోని కొత్తవలస-కొరాపుట్ లైనులో డీఆర్‌ఎం లలిత్ బొహ్రా ఆదివారం తనిఖీలు చేపట్టారు. విండో ట్రయిలింగ్ ద్వారా ఈ లైనులో జరుగుతున్న డబుల్ లైను నిర్మాణ పనులు, సొరంగాలు, వంపులు, ట్రాక్, వంతెనలు, పాయింట్లు, క్రాసింగ్‌లను క్షుణ్ణంగా చూశారు. కొరాపుట్ స్టేషన్‌లో జరుగుతున్న అభివృద్ధి పనులు, ప్రయాణికులకు కల్పిస్తున్న మౌలిక సదుపాయాలను పరిశీలించారు. శివలింగపురం స్టేషన్ యార్డులోని సదుపాయాల నిర్వహణను తనిఖీ చేశారు. కొరాపుట్-శివలింగపురం స్టేషన్ మాస్టర్లతో పలు విషయాలపై చర్చించారు. అధికారులు పాల్గొన్నారు.

ముగిసిన నాటకోత్సవాలు

మురళీనగర్, మార్చి 16 (ఆంధ్రజ్యోతి): కె.వి.మెమోరియల్ ఆర్ట్స్ అసోసియేషన్, విశాఖపట్నం పోర్ట్ పెన్షనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సంయుక్తంగా చేపట్టిన మూడు రోజుల రాష్ట్ర స్థాయి నాటకోత్సవాలు ఆదివారం ముగిశాయి. మురళీనగర్ వైశాఖీ స్పోర్ట్స్ వేదికగా చేపట్టిన ఉత్సవాల్లో ఆదివారం ఎంపీ శ్రీభరత్ అతిథిగా హాజరయ్యారు. వేడుకల్లో ప్రతిభ చూపినవారికి బహుమతులు అందించారు. చౌదరి అప్పారావు నిర్వహణలో జరిగిన సభలో పి.టి.మాధవ్, బంగార్రాజు తదితరులు పాల్గొన్నారు. భక్తప్రహ్లాద పౌరాణిక పద్యనాటకాన్ని ప్రదర్శించారు.

దేవరుల కల్యాణ మహోత్సవానికి పూర్ణాహుతి



అలంకరణలో ఉత్సవమూర్తులు

మహారాణిపేట, మార్చి 16 (ఆంధ్రజ్యోతి): కన్యకా పరమేశ్వరీ ఆలయంలో నగరేశ్వరస్వామి- వింధ్యవాహిని, జనార్దనస్వామి, కోనకమలాదేవి దేవరుల కల్యాణ మహోత్సవాలు ఆదివారం ముగిశాయి. ఈ నెల 10 నుంచి జరుగుతున్న వేడుకలు ఉదయం పూర్ణాహుతి, బలిహరణ, ఈశ్వరాభిషేకం, నీరాజన, మంత్రపుష్పాలు, పుష్పయాగం, పండిత సత్కారాలు, దంపత తాంబూలాలు, ప్రసాద వితరణతో ముగిశాయి. ఆర్య వైశ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

హద్దు మీరితే కఠిన చర్యలు



రౌడీషీటర్లకు సూచనలు చేస్తున్న ఏసీపీ లక్ష్మణమూర్తి

సీతంపేట, మార్చి 16 (ఆంధ్రజ్యోతి): నేర కార్యకలాపాల్లో పాల్గొని ఇప్పటికే రౌడీ షీట్ ఉన్నవారు, తప్పుడు మార్గంలో నడుస్తూ మళ్లీ అదే పద్ధతి కొనసాగిస్తే తాట తీస్తామని ద్వారకా పోలీసు స్టేషన్ సీఐ రమణ తీవ్రంగా హెచ్చరించారు. ద్వారకా పోలీసు స్టేషన్ ఆవరణలో ఆదివారం కౌన్సెలింగ్ ఇచ్చారు. నగరంలోని ఏ ప్రాంతంలోనైనా అల్లర్లు, ఇతర అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే సహించేదిలేదని, పోలీసు కనుసన్నలలో ఉంటూ మంచి మార్గంలో నడవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ సీఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

నాలుగో పట్టణ పరిధిలో...

నాలుగో పట్టణ పోలీసు స్టేషన్ పరిధిలోని రౌడీషీటర్లకు సీఐ సత్యనారాయణ ఆదివారం కౌన్సెలింగ్ ఇచ్చారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఈస్ట్ ఏసీపీ లక్ష్మణమూర్తి రౌడీ షీటర్లతో పలు నేర అంశాలను ప్రస్తావిస్తూ సత్‌ప్రవర్తనతో మెలగాలని సుతిమెత్తగా హెచ్చరించారు. ఎస్‌ఐ, సిబ్బంది పాల్గొన్నారు.

జైలులో ఖైదీలకు సెల్‌ఫోన్లు అందించిన దంపతుల అరెస్టు

ఆరిలోవ, మార్చి 16 (ఆంధ్రజ్యోతి): కేంద్ర కారాగారంలో ఉన్న ఖైదీలకు సెల్‌ఫోన్లు అందించారనే అభియోగం నిర్ధారణ కావడంతో గతంలో ఈ కారాగారంలో ఫార్మాసిస్టుగా పనిచేసిన శ్రీనివాసరావుతోపాటు అతడి భార్య పుష్పలతను ఆదివారం ఆరిలోవ పోలీసులు అరెస్టు చేశారు. ఈ ఇద్దరిపై గత జనవరి 31న జైలర్ సుకుమార్ ఆరిలోవ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీనిపై ఎస్‌ఐ కృష్ణ నేతృత్వంలో పోలీసులు దర్యాప్తు చేపట్టి శ్రీనివాసరావు, పుష్పలతలు నేరానికి పాల్పడినట్టు నిర్ధారించారు. ఈ నేపథ్యంలో శ్రీనివాసరావు, పుష్పలత దంపతులను ఆదివారం సాయంత్రం దారపాలెం వద్ద అరెస్ట్ చేసి కోర్టుకు తరలించినట్లు దర్యాప్తు అధికారి ఎస్‌ఐ కృష్ణ వెల్లడించారు. శ్రీనివాసరావు జైలులో శిక్ష అనుభవిస్తున్న నాగ మల్లేశ్వరరావు అనే ముద్దాయికి రెండు మొబైల్ ఫోన్లు అందించినట్టు తమ దర్యాప్తులో తేలిందని ఎస్‌ఐ కృష్ణ తెలిపారు. ఈ మేరకు శ్రీనివాసరావు, పుష్పలతలను అరెస్ట్ చేసి కోర్టులో హాజరు పరిచినట్టు తెలిపారు. ప్రస్తుతం శ్రీనివాసరావు, ఆయన భార్య పుష్పలత శ్రీకాకుళం జిల్లా జలుమూరు పీహెచ్‌సీలో విధులు నిర్వహిస్తున్నారు.

హార్బర్‌లో చేపలా...అమ్మో..కొనలేం!



ఫిషింగ్ హార్బర్‌లో మత్స్య ఉత్పత్తుల విక్రయం

మహారాణిపేట, మార్చి 16 (ఆంధ్రజ్యోతి): విశాఖపట్నం హార్బర్ అనగానే తక్కువ ధరకు తాజా సముద్ర చేపలు లభ్యమవుతాయన్నది నానుడి. నగరవాసులతోపాటు సమీప ప్రాంతాల నుంచి జనం ఎగబడేవారు. ఆది, మంగళ, బుధవారాల్లో ఇక్కడి చేపల మార్కెట్ కిక్కిరిసేది. నచ్చిన చేపలు కొనుగోలు చేసుకుని చిరుదరహాసంతో వెనుదిరిగేవారు. ఇదంతా ఒకప్పటి మాట. మరి నేడో..? హార్బర్‌లో మత్స్య విక్రయాలంటే జడుసుకుంటున్నారు. చేపల ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. ఎక్కడెక్కడ నుంచో వ్యయ, ప్రయాసల కోర్చి ఆశగా వస్తే వారు చెప్పిన ధరకు కొనుగోలు చేయలేక ఉసూరుమంటూ వెనుదిరగడమో, జిహ్వ చాపల్యాన్ని చంపుకోలేక తక్కువ పరిమాణంలో కొనుగోలు చేసుకుని వెళ్లడమో చేస్తున్నారు. ధరల నియంత్రణ లేకపోవడంతో హార్బర్ వద్ద మత్స్య విక్రయ కేంద్రం గత ప్రాభవాన్ని కోల్పోయింది. రైతులు శ్రమకోర్చి పండించిన పంటకు రైతుబజార్‌లో అధికారులు ధర నిర్ణయిస్తారు. ఇది రైతులకు, కొనుగోలుదారులకు ఉభయతారకంగా ఉంటోంది. మాంసాహార విక్రయశాలల్లో కూడా నిర్దిష్టమైన ధర ఉంటుంది. దీంతో కొనుగోలుదారులకు ఒక అంచనా, అవగాహన ఉంటుంది. ఫిషింగ్ హార్బర్‌లో మాత్రం చేపలు, రొయ్యల ధరకు నియంత్రణ లేకుండాపోయింది. రూ.వంద విలువ చేసే చేపల ధర రూ.400 నుంచి రూ.500 చెబుతుండడంతో కొనుగోలుదారులు నోరెళ్లబెట్టాల్సి వస్తోంది. తూకంలో కూడా మోసం ఉంటోందని ఆరోపిస్తున్నారు. ఒకసారి వచ్చినవారు రెండోసారి అటువైపు రావటానికి ఇష్టపడటంలేదు. దీనితో వీధిలోకి వచ్చే చిరువ్యాపారుల వద్ద కొనుగోలు చేయటానికి ఇష్టపడుతున్నారు. గతంలో హార్బర్‌లో చేపలు, రొయ్యలు, పీతలు వంటివి తాజాగా తక్కువ ధరకు లభ్యమయ్యేవి. ఇప్పుడు మత్స్యకారులు చెప్పే రేట్లు విని ఆదివారం చాలామంది హార్బర్‌కు రావటమే మానేశారు. గతంలో అనుకూలమైన ధరలు ఉండడంతో మత్స్య సంపద ఎప్పటివప్పుడు అమ్ముడయ్యేది. ఇప్పుడు పెంచేసిన ధరల కారణంగా మునుపటి మాదిరి చేపలు విక్రయం కాకపోవడంతో ఐసు పెట్టెల్లో భద్రపరిచి అమ్ముతున్నారు. అంతదూరం వెళ్లి నిల్వ చేపలు కొనడానికి ఇష్టపడక హార్బర్‌కు వెళ్లడమే మానుకున్నారు. చేపల ధరలపై నియంత్రణ, కచ్చితమైన తూకాలు ఉండేలా మత్స్యశాఖ అధికారులు, సంఘాల ప్రతినిధులు చొరవ చూపకపోతే సమీప భవిష్యత్‌లో ఫిషింగ్ హార్బర్‌కు కొనుగోలుదారులు రాకపోయినా ఆశ్చర్యపోనవసరం లేదు.

ఒక్క నిమిషం ఆలస్యమైనా అనుమతించం

పది పరీక్షా కేంద్రాల్లో ఏర్పాట్లు పూర్తి: చీఫ్ సూపరింటెండెంట్ లక్ష్మీనరస

అక్కయ్యపాలెం, మార్చి 16 (ఆంధ్రజ్యోతి): సోమవారం నుంచి ప్రారంభం కానున్న పదో తరగతి పరీక్షలకు గ్రేటర్ 26వ వార్డు ఎన్‌జీజీఓస్ కాలనీలోని ఎంపీఎల్ జీవీఎంసీ ఉన్నత పాఠశాలలో ఏర్పాట్లు పూర్తి చేసినట్లు చీఫ్ సూపరింటెండెంట్ బి.లక్ష్మీనరస తెలిపారు. ఈ కేంద్రంలో 240 మంది పరీక్షలు రాస్తారన్నారు. ఒక్క నిమిషం ఆలస్యమైనా పరీక్షకు అనుమతించబోమని స్పష్టం చేశారు. కేంద్రంలో లైట్లు, ఫ్యాన్లు, తాగునీరు, బెంచీలు తదితర సదుపాయాలు కల్పించామని పేర్కొన్నారు. ఈ పాఠశాల విద్యార్థులు 123 మంది వివిధ పాఠశాలల్లో పరీక్షలు రాస్తారన్నారు. పరీక్షలు చక్కగా రాసేలా విద్యార్థులను తీర్చిదిద్దామని, నూరు శాతం ఫలితాలు ఆశిస్తున్నామని తెలిపారు. లలితానగర్‌లోని జ్ఞాననికేతన్ పాఠశాలలో 240 మంది పరీక్షలు రాసేందుకు 10 గదులు కేటాయించారు. గ్రేటర్ 42వ వార్డు రైల్వే న్యూకాలనీలోని కేఎస్‌ఎం బాలికల ఉన్నత పాఠశాలలో 199 మంది విద్యార్థులు పరీక్ష రాస్తారని చీఫ్ సూపరింటెండెంట్ కె.రాము తెలిపారు. పరీక్షల కోసం 9 గదులు కేటాయించినట్లు పేర్కొన్నారు. ఈ పాఠశాలకు చెందిన 66 మంది పరీక్షలు రాస్తారని చెప్పారు. అందులోనే ఉన్న మరో జీవీఎంసీ ఉన్నత పాఠశాలలో 240 మంది పరీక్షలు రాస్తారని చీఫ్ సూపరింటెండెంట్ జి.సన్యాసిరావు తెలిపారు.



ఎన్‌జీజీఓస్ కాలనీలోని ఎంపీఎల్ జీవీఎంసీ ఉన్నత పాఠశాల పరీక్షా కేంద్రం

అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్న ఘనత సీఎం చంద్రబాబుదే: గండి బాబ్జి

విశాఖపట్నం, మార్చి 16 (ఆంధ్రజ్యోతి): ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సుదీర్ఘ రాజకీయ జీవితం ఆదర్శప్రాయమని టీడీపీ పార్లమెంటు అధ్యక్షుడు గండి బాబ్జి అన్నారు. ఆదివారం జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సీఎంగా చంద్రబాబు హయాంలో అనేక రకాలుగా అభివృద్ధి జరిగిందన్నారు. విశాఖకు రైల్వేజోన్, మెట్రో రైలు తీసుకువచ్చిన ఘనత ఆయనదేనన్నారు. ఉత్తరాంధ్ర, ఉమ్మడి విశాఖ జిల్లాలో అనేక ప్రాజెక్టులకు శ్రీకారం చుట్టారన్నారు. పోలవరం ప్రాజెక్టు పనులు తిరిగి ప్రారంభమయ్యాయన్నారు. గాడి తప్పిన విద్యుత్ రంగాన్ని చక్కదిద్దుతున్నారని అన్నారు. జగన్‌తో ఏళ్లతరబడి కలిసి పనిచేసిన విజయసాయిలో ఇప్పుడు పరివర్తన వచ్చిందని బాబ్జి అన్నారు. విలేకరుల సమావేశంలో నాయకులు గొంప సత్యనారాయణ, వెల్లంకి భరత్ పాల్గొన్నారు.

సమాన పనికి సమాన వేతనం వర్తింపచేయాలి

ప్రభుత్వానికి ఏపీ జేఏసీ చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు సూచన



సదస్సులో మాట్లాడుతున్న ఏపీ జేఏసీ చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు, ఎమ్మెల్సీ గాదె శ్రీనివాసులు నాయుడు, వేదికపై ఇతర ప్రముఖులు

సీతంపేట, మార్చి 16 (ఆంధ్రజ్యోతి): సమగ్ర శిక్ష ద్వారా 2013 నుంచి ఆర్ట్ వర్క్ పీఈటీ ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న వారిని క్రమబద్ధీకరించాలని, సాధ్యం కాకుంటే కనీసం సమాన పనికి సమాన వేతనం వర్తింపచేయాలని ఏపీ జేఏసీ చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని కోరారు. ద్వారకానగర్‌లోని పౌరగ్రంథాలయంలో ఆంధ్రప్రదేశ్ వర్క్ ఆర్ట్ పీఈటీ ఇన్‌స్ట్రక్టర్స్ యూనియన్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విశాఖ ఉమ్మడి జిల్లా ప్రాంతీయ సదస్సు ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన బొప్పరాజు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రాష్ట్రంలో ఉపాధ్యాయులుగా 5,800 మంది, కాంట్రాక్ట్ పద్ధతిలో 460 మంది పనిచేస్తున్నారని పేర్కొన్నారు. తక్షణమే మినిమమ్ టైమ్ స్కేల్ వర్తింపచేయాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయుల బోధనకు తగిన విధంగా సిలబస్ లేకపోవడం, ఇతర పనులు ఎక్కువగా చేయాల్సిన పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. ఫలితంగా విద్యార్థులకు నాణ్యమైన బోధన అందించలేకపోతున్నామని తెలిపారు. గతంలో జారీ చేసిన ఉత్తర్వు ప్రకారం ఈఎస్‌ఐ, ఈపీఎఫ్ ప్రయోజనాలు తక్షణమే అమలు చేయాలని బొప్పరాజు డిమాండ్ చేశారు. ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వం సానుకూలంగా పరిశీలించి న్యాయం చేయాలని కోరారు. మధ్యాహ్నం జరిగిన ప్రాంతీయ సదస్సులో ఇటీవల ఉత్తరాంధ్ర ఎమ్మెల్సీగా ఎన్నికైన గాదె శ్రీనివాసులు నాయుడు మాట్లాడుతూ ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏపీ జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు పలిశెట్టి దామోదర్‌రావు, సంఘాల ప్రతినిధులు శివకుమారి రెడ్డి, రవిచంద్, ఎస్.నాగేశ్వరరెడ్డి, ఎస్.ఎ. త్రినాథరావు, కె.ఎన్.రావు, బాగవతుల శంకర్ పాల్గొన్నారు.

ఆంధ్ర వైద్య కళాశాల క్రీడాకారులకు పతకాలు



వాలీబాల్, బాల్ బ్యాడ్మింటన్ విజేతలతో ప్రిన్సిపాల్ డాక్టర్ సంధ్యాదేవి

విశాఖపట్నం స్పోర్ట్సు, మార్చి 16 (ఆంధ్రజ్యోతి): డాక్టర్ ఎన్టీఆర్ యూనివర్సిటీ ఆఫ్ హెల్త్ సైన్సెస్, 26వ రాష్ట్ర మెడికల్, డెంటల్ అంతర్ కళాశాలల పురుషుల వాలీబాల్, బాల్ బాడ్మింటన్ టోర్నీలలో ఆంధ్ర వైద్య కళాశాల పతకాల పంట పండించింది. వాలీబాల్ టోర్నీలో చాంపియన్ ట్రోఫీతోపాటు స్వర్ణ పతకం కైవసం చేసుకోగా, బాల్ బ్యాడ్మింటన్ టోర్నీలో రజత పతకం వశమైంది. వాలీబాల్, బాల్ బ్యాడ్మింటన్ జట్లకు సారథులుగా వ్యవహరించిన కరుణాకర్ రాజు, భానుప్రకాష్‌లు ఆటగాళ్లను విజయపథంలో నడిపించారు. ఈ సందర్భంగా ఆంధ్ర వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.వి.ఎస్.ఎం.సంధ్యాదేవి తన కార్యాలయం ఆవరణలో పతక సాధకులను అభినందించారు. కళాశాల ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ ఎంఎస్ఎన్ పాత్రుడు, స్పోర్ట్సు కార్యదర్శి భానుసతీష్ క్రీడాకారులను అభినందించారు.

రొమ్ము క్యాన్సర్‌పై అవగాహన పెంచుకోవాలి



అవగాహన కల్పిస్తున్న డాక్టర్ పి.వంశీధర్


సీతంపేట, మార్చి 16 (ఆంధ్రజ్యోతి): ప్రతి మహిళ రొమ్ము క్యాన్సర్‌పై తప్పనిసరిగా అవగాహన పెంచుకొని తగిన జాగ్రత్తలు తీసుకుంటే, ఆ మహమ్మారి నుంచి దూరంగా ఉండవచ్చని ప్రముఖ సర్జికల్ అంకాలజిస్ట్ డాక్టర్ వంశీధర్ పుట్టిపు పేర్కొన్నారు. శంకరమఠం రోడ్డులోని వి హెల్త్ కేర్ సెంటర్‌లో రొమ్ము క్యాన్సర్‌పై ఆదివారం అవగాహన కార్యక్రమాన్ని, ఉచిత రోగ నిర్ధారణ పరీక్షలను నిర్వహించారు. ఆరోగ్యకరమైన అలవాట్లతో క్యాన్సర్‌ను దూరం చేయవచ్చని, రాబోయే తరంలో అమ్మలు కాబోయేవారికి వాక్సినేషన్ ద్వారా క్యాన్సర్‌ను పూర్తిగా నివారించవచ్చని డాక్టర్ వంశీధర్ పేర్కొన్నారు. వైద్య బృందం మాధురి, చరిత, తేజశ్రీ, మధువర్షిణిలు మహిళలకు రొమ్ము క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు, రోటరీ క్లబ్ ప్రతినిధులు చింత నేతాజి, బ్రహ్మానందం, వి హెల్త్ కేర్ డైరెక్టర్ రమేష్, సీహెచ్ కృష్ణ, కె.రంగారావు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ సంఘం ప్రధాన కార్యదర్శిగా విశ్వనాథం

అక్కయ్యపాలెం, మార్చి 16 (ఆంధ్రజ్యోతి): ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎన్‌జీజీఓస్ కాలనీలోని జీవీఎంసీ ఉన్నత పాఠశాల తెలుగు ఉపాధ్యాయుడు ఎంఎస్‌వీ విశ్వనాథం నియమితులయ్యారు. కాలనీలోని సంఘ కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షుడు శవన్న అధ్యక్షతన ఆదివారం సర్వసభ్య సమావేశం జరిగింది. జిల్లా కోశాధికారిగా కనకల సన్యాసినాయుడు, నగర అధ్యక్షునిగా సుదర్శన పట్నాయక్, ప్రధాన కార్యదర్శిగా దొరబాబు నియమితులయ్యారు. సంఘ నాయకులు శ్రవణ్ కుమార్, చిన్ని శ్రీనివాస్, ఆవనాపు అరుణ్ కుమార్, ఎంపీ శ్రీనివాస్, కె.గోపీనాథ్, రామలక్ష్మి పాల్గొన్నారు.

పాత పెన్షన్ స్కీమ్ సాధించేవరకు పోరాట బాట వీడొద్దు

కేంద్ర, రాష్ట్ర ఉద్యోగులకు అజశర్మ పిలుపు



సదస్సులో మాట్లాడుతున్న అజశర్మ

మద్రిపాలెం, మార్చి 16 (ఆంధ్రజ్యోతి): పాత పెన్షన్ స్కీమ్ సాధించేవరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు తమ పోరాటాన్ని కొనసాగించాలని ఉత్తరాంధ్ర అభివృద్ధి వేదిక ప్రధాన కార్యదర్శి ఎ.అజశర్మ పిలుపునిచ్చారు. ఆదివారం మద్రిపాలెం వుడాకాలనీలోని కమ్యూనిటీ హాల్లో డిఫెన్స్ కో-ఆర్డినేషన్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన యూపీఎస్ అవసరమా? శాపమా? అనే అంశంపై నిర్వహించిన సదస్సులో ఆయన ప్రధాన వక్తగా పాల్గొన్నారు. పాత పెన్షన్ విధానానికి కొత్తవి ఏమాత్రం ప్రత్యామ్నాయం కావన్నారు. పేఅవుట్ పేరుతో పెన్షన్ ప్రకటించడమే యూపీఎస్‌లో సుగుణమని, దానికి కూడా అనేక షరతులు విధించారన్నారు. ప్రభుత్వం ఇప్పుడున్న 14శాతానికి మరో నాలుగున్నరశాతం వాటా పెంచిందని, ఈ నిధులన్నీ కార్పొరేట్లకు ఉపయోగపడేలా షేర్‌మార్కెట్లకు పంపిస్తున్నారన్నారు. ఓపీఎస్ పెన్షన్ ఇవ్వడం ప్రభుత్వానికి భారం కాదన్నారు ఒకసారి యూపీఎస్‌లోకి వెళితే మళ్లీ వెనక్కి రావడం అసాధ్యమన్నారు. సదస్సులో ఎస్‌ఏడీసీఈ గౌరవ అధ్యక్షుడు ఏవీ థామస్, పబ్లిక్ సెక్టార్ కో-ఆర్డినేషన్ కమిటీ కన్వీనర్ జ్యోతీశ్వరరావు, డిఫెన్స్ కో-ఆర్డినేషన్ కమిటీ చైర్మన్ రెడ్డి వెంకటరావు, వైఏరాజేష్, ఆర్.శ్రీనివాస్, కె.శ్రీనివాసరావు, జి.అరుణ్‌కుమార్, ఎ.సునీల్‌కుమార్, దీన్ అహ్మద్, భానోజీ, వై.శేఖర్, ఉద్యోగ నాయకులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

పొట్టి శ్రీరాములు త్యాగం చిరస్మరణీయం



పొట్టి శ్రీరాములు చిత్రపటానికి నివాళులర్పించిన టీడీపీ విశాఖ పార్లమెంటు అధ్యక్షుడు గండి బాబ్జి తదితరులు

మహారాణిపేట/అల్లిపురం/సీతమ్మధార, మార్చి 16 (ఆంధ్రజ్యోతి): జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆదివారం అమరజీవి పొట్టిశ్రీరాములు జయంతి కార్యక్రమం నిర్వహించారు. శ్రీరాములు చిత్రపటానికి పార్టీ విశాఖ పార్లమెంటు అధ్యక్షుడు గండి బాబ్జి, ఉపాధ్యక్షుడు గొంప సత్యనారాయణ, విశాఖ ఉత్తర నియోజకవర్గ నాయకుడు వెల్లంకి భరత్, ఇతర నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కేజీహెచ్‌లో సూపరింటెండెంట్ డాక్టర్ శివానంద్ పొట్టి శ్రీరాములు చిత్రపటం వద్ద నివాళులర్పించి ఆయన త్యాగాలను స్మరించుకున్నారు. ఆర్‌ఎంవో మోహర్‌కుమార్, నర్సింగ్ సిబ్బంది, అధికారులు పాల్గొన్నారు. 32వ వార్డు కార్పొరేటర్ కందుల నాగరాజు బీచ్‌రోడ్డులోని శ్రీరాములు విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ కోసం ప్రాణత్యాగం చేసిన అమరజీవి జయంతిని స్థానిక ప్రజాప్రతినిధులు, మేయర్ విస్మరించడం బాధాకరమన్నారు. కృష్ణ, వెంకట్, టమాట అప్పారావు, కందుల కేదార్నాథ్, బద్రీనాథ్ పాల్గొన్నారు. ఏపీఈపీడీసీఎల్ సంస్థ ఆవరణలో ఉద్యోగులు పొట్టి శ్రీరాములుకు ఘనంగా నివాళులర్పించారు. ఆయన చిత్రపటానికి చీఫ్ జనరల్ మేనేజర్ బి.అశోక్‌కుమార్, సిబ్బంది పూలమాలలు వేశారు.

ట్రావెల్స్ బస్సు నుంచి మంటలు

- విశాఖ నుంచి హైదరాబాద్‌కు వెళుతున్న బస్సు
- భయంతో బయటకు పరుగులు తీసిన 36 మంది ప్రయాణికులు

ఎస్.రాయవరం, మార్చి 16 (ఆంధ్రజ్యోతి): విశాఖపట్నం నుంచి హైదరాబాద్‌కు 36 మంది ప్రయాణికులతో వెళుతున్న వీఆర్‌ఎల్ ట్రావెల్స్ బస్సు నుంచి ఆదివారం రాత్రి 10 గంటల సమయంలో మంటలు వ్యాపించాయి. అటుగా వెళుతున్న వాహనచోదకులు డ్రైవర్‌ను అప్రమత్తం చేయడంతో పెనుప్రమాదం తప్పింది. మండలంలోని గెడ్డపాలెం జంక్షన్ సమీపంలో జాతీయ రహదారిపై ఈ సంఘటన జరిగింది. డ్రైవర్ బస్సును రోడ్డు పక్కన నిలపడంతో ప్రయాణికులు భయంతో బయటకు పరుగులు తీశారు. బస్సు వెనుక భాగంలో ఉన్న చక్రాల నుంచి మంటలు రావడంతో వెంటనే అగ్నిమాపక సిబ్బందికి సమాచారం ఇచ్చారు. సిబ్బంది వచ్చి మంటలను అదుపు చేశారు. దీంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. వెనుక చక్రాల డ్రమ్ము పట్టేయడంతో మంటలు వ్యాపించాయని డ్రైవర్ తెలిపాడు. మరో బస్సులో తమను తరలించాలని డ్రైవర్‌ను ప్రయాణికులు కోరారు. అయితే తానేమీ చేయలేనని డ్రైవర్ చెప్పడంతో అసహనం వ్యక్తం చేశారు. బస్సులో 36 మంది ప్రయాణికులు ఉండగా, వీరిలో సగం మంది మహిళలే. వీరంతా చీకట్లో దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. ఆదివారం అర్ధరాత్రి వరకు వేచి ఉన్నారు.

నేటి నుంచి ‘పది’ పరీక్షలు

... 5వ పేజీ తరువాయి

వివరాలు ఏర్పాటుచేశారు. క్వీన్‌మేరీస్ ఉన్నత పాఠశాలలో ఫ్లయింగ్ స్క్వాడ్స్‌తో జిల్లా పరిశీలకుడు సమావేశమయ్యారు.

కలెక్టర్, డీఈవో శుభాకాంక్షలు

పదో తరగతి పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు కలెక్టర్ ఎంఎన్.హరేంధిర ప్రసాద్, డీఈవో ప్రేమ్‌కుమార్ శుభాకాంక్షలు తెలిపారు. ప్రశాంతంగా పరీక్షలు రాయాలని సూచించారు. సకాలంలో కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు.

సీతాకోక చిలుకల కనువిందు

... 5వ పేజీ తరువాయి

నరికేయడం, శరవేగంగా మానవ ఆవాసాలు విస్తరించడం, వర్షాలు తగ్గడం, వేడి వాతావరణం నెలకొనడం వంటి ప్రతికూల పరిస్థితులు సీతాకోక చిలుకల ఉనికిపై ప్రభావం చూపుతున్నాయి. కంబాలకొండ, జూ, కైలాసగిరి, యారాడ కొండ పరిసరాల్లో గుంపులుగా సంచరించే సీతాకోకచిలుకలు ఇప్పుడు బాగా తగ్గిపోయాయి. సమూహంగా పయనించడం వీటి ప్రత్యేకత. కేవలం 20 రోజులు మాత్రమే జీవించే సీతాకోక చిలుక ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి నిత్యం వలస పోతుంటాయి. మధ్యలో కొన్ని రకాల ఔషధ మొక్కలు, గుబురుగా ఉండే మొక్కలపై గుడ్లు పెడతాయి. విశాఖ నుంచి ఒడిశా వరకు సీతాకోక చిలుకలకు ఆహ్లాదకరమైన వాతావరణం ఉంటుంది. అయితే ప్రస్తుతం వాతావరణంలో మార్పుల నేపథ్యంలో వాటి ఉనికి ప్రమాదంలో పడింది.

నకిలీ డీలర్లదే హవా!

... 5వ పేజీ తరువాయి

ఎం.రవిప్రసాద్, అతని భార్య వెంకట రమణమ్మగా వెబ్‌సైట్‌లో ఉంటే నామినీగా వేరే వ్యక్తి ఫొటో ఉంది. నంబరు 0386232, 243, డిపోలకు ఫొటోయే లేదు. స్వయంశక్తి సంఘాలు నిర్వహించే డిపోలకు కొన్ని చోట్ల ఫొటోలుండగా మరికొన్నిచోట్ల కళాసీల ఫొటోలున్నాయి. వన్‌టౌన్ ఏరియా నంబరు 0386252 డిపోను స్వయంశక్తి సంఘం నిర్వహిస్తోంది. వెబ్‌సైట్‌లో సంఘం అధ్యక్షురాలి హోదాలో కోడూరు అప్పలరత్నం (వైసీపీ కార్పొరేటర్) ఫొటో ఉంది. కార్పొరేటర్‌గా ఎన్నికైన తరువాత డిపో నిర్వహణ తప్పించాలి. కానీ ఇప్పటి వరకు ఆమె పేరు వెబ్‌సైట్‌లో ఉండడం పౌరసరఫరాల శాఖ అవినీతికి అద్దంపడుతోంది. నకిలీ డీలర్లకు అధికారులతో వ్యక్తిగత పరిచయాలున్నాయి. ఒరిజినల్ డీలరు నుంచి లీజుకు తీసుకోవడం/అనధికారికంగా కొనుగోలుచేసిన తరువాత నకిలీ డీలరు ఆధార్ నంబరును అథంటికేషన్ రిజిస్టర్‌లో నమోదు చేస్తారు. తరువాత ఆన్‌లైన్‌లో ఆధార్ నంబరు పొందుపరుస్తారు. కానీ సరకులు విడిపించి, విక్రయించే వరకు నకిలీ డీలరే తన ఆధార్‌నంబరుతో బయోమెట్రిక్ వేస్తున్నారు. ఈ వ్యవహారం చెకింగ్ ఇన్‌స్పెక్టర్లకు తెలుసు. కానీ పట్టించుకోవడం లేదు. నకిలీ డీలర్ల పేర్లు, ఆధార్ నంబర్లు మార్చే వ్యవహారం జిల్లా పౌరసరఫరాల శాఖ కేంద్రంగానే జరుగుతోందని కొందరు డీలర్లే ఆరోపిస్తున్నారు. ఇసుకతోట ప్రాంతంలో ఒక డీలరుపై 6-ఎ కేసు నమోదైన తరువాత విదేశాలకు వెళ్లిపోయారని సమాచారం. నామినీ తీసుకున్న అతని తండ్రే (ఈయనకు ఒక డిపో ఉంది) ఆ డిపో నడుపుతున్నారు. గాజువాక, వన్‌టౌన్ ఏరియాలో నకిలీలదే పైచేయని ఓ డీలరు ఆరోపించారు. శ్రీహరిపురం ప్రాంతంలో ఒకే వ్యక్తి నాలుగు డిపోలు నడుపుతున్నట్టు వచ్చిన ఫిర్యాదులపై జాయింట్ కలెక్టర్ విచారణకు ఆదేశించిన తరువాత కూడా పౌరసరఫరాలశాఖ అధికారుల తీరులో మార్పు కనిపించలేదనే విమర్శలు వినిపిస్తున్నాయి.

దూర విద్య పేరిట దగా!

... 5వ పేజీ తరువాయి

కొందరు ప్రచారం చేస్తుండడం గమనార్హం. పైగా వందశాతం పాస్ గ్యారంటీ అంటూ విద్యార్థులను మోసం చేస్తున్నారు. కొన్ని కాలేజీలు బహిరంగంగానే ఈ తరహా ప్రచారంతో ప్రవేశాలను కల్పించి, రూ.లక్షల్లో వసూలు చేస్తున్నారు. ఈ వ్యవహారం వెనుక డబ్బులు చేతులు మారిందనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఉన్నతాధికారులు ప్రత్యేకంగా దృష్టి సారించాలని పలువురు కోరుతున్నారు.

అడ్డగోలు వ్యవహారాలు

దూర విద్యా కేంద్రాన్ని అడ్డు పెట్టుకుని కొన్ని కాలేజీలు అడ్డగోలు వ్యవహారాలకు తెర తీశాయనే విమర్శలున్నాయి. డిగ్రీ పూర్తి చేయలేనివారు, ఆ కోరిక ఉన్నా ప్రైవేటు ఉద్యోగాల్లో స్థిరపడిన వారిని లక్ష్యంగా చేసుకుని ఇటువంటి దందాకు తెరతీస్తున్నారు. ఇటువంటి కాలేజీలపై అధికారులు ప్రత్యేకంగా దృష్టి సారించాలి. దీనిపై ఏయూ దూర విద్యా కేంద్రం డైరెక్టర్ ప్రొఫెసర్ విజయ్‌మోహన్‌ను వివరణ కోరగా ఈ తరహా ప్రవేశాలకు అవకాశం కల్పించలేదన్నారు. ఏయూ అధికారులను సంప్రదించకుండా విద్యార్థులు ఫీజులు చెల్లించవద్దన్నారు. నోటిఫికేషన్ ఇస్తే వెబ్‌సైట్‌లో వివరాలు ఉంటాయని, అప్పుడు మాత్రమే స్పందించాలన్నారు. ఈ తరహా చర్యలకు పాల్పడుతున్న వారిపై దృష్టి సారించి కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

బొర్రా గుహల అభివృద్ధికి అవరోధాలు

... 5వ పేజీ తరువాయి

సంఖ్యలో వచ్చే పర్యాటకులకు సరైన ప్రయాణ, పార్కింగ్, వసతి సౌకర్యాలు లేవు. వీటి కోసం 5.89 ఎకరాల స్థలంలో రూ24 కోట్లతో పనులు చేపట్టాలని ఏపీటీడీసీ ప్రణాళిక రూపొందించింది. అందులో రెండు ఎకరాలు పార్కింగ్‌కు కేటాయించారు. బొర్రా గుహలకు వచ్చే మార్గంలో అందమైన స్వాగత ద్వారం, గుహల వద్ద మరో ద్వారం ఏర్పాటు చేయాలని డిజైన్లు సిద్ధం చేశారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ఎలక్ట్రిక్ చార్జింగ్ వాహనాలను వినియోగంలోకి తీసుకురావాలని ప్రతిపాదించారు. ప్రధాన మార్గం నుంచి గుహల వరకు వాటినే నడపాలని నిర్ణయించారు. పర్యాటకుల కోసం టాయిలెట్లు, లగేజీ భద్రపరచుకునే గదులు తదితరాలు అందులో ఉన్నాయి. స్థానిక గిరిజనులు తయారుచేసిన కళాకృతులు, పండించిన ఆర్గానిక్ ఉత్పత్తులను విక్రయించుకోవడానికి మార్కెట్ ప్లాన్ చేశారు. గుహలకు వెళ్లే మార్గంలో రెండు వైపులా ఫుట్‌పాత్‌లు, లోయల అందాలను తిలకించేందుకు వ్యూ పాయింట్లు, విజువల్ డెక్‌లకు స్థలాలు ఎంపిక చేశారు. ఎంటర్‌టెయిన్‌మెంట్ కోసం ఎడ్వెంచర్ స్పోర్ట్స్, ఎగ్జిబిషన్ నిర్వహించాలని ప్రణాళికలు సిద్ధం చేశారు. గుహ లోపలి అందాలను విభిన్న కోణాల్లో చూపించడానికి సౌండ్ అండ్ లైటింగ్ సిస్టమ్‌ను ప్లాన్ చేశారు. ఇది మంచి ప్రాజెక్ట్ అయినప్పటికీ పర్యాటక శాఖ నిధులు మంజూరుకు ముందుకు రాకపోవడంతో ఆసక్తి ఉన్నప్పటికీ కాంట్రాక్టర్లు ముందుకు రావడం లేదనే వాదన వినిపిస్తోంది. ప్రభుత్వం వారికి నమ్మకం కలిగేలా హామీ ఇస్తే తప్ప కొత్త ప్రాజెక్టులు పట్టాలపైకి వచ్చే అవకాశం లేదనే వాదన వినిపిస్తోంది.

పొట్టి శ్రీరాములు చిరస్మరణీయుడు

'అమరజీవి' జయంతి సందర్భంగా పలువురి ఘన నివాళి

బీచ్ రోడ్డు, మార్చి 16 (ఆంధ్రజ్యోతి) : 'అమరజీవి' పొట్టి శ్రీరాములు ఆశయ సాధనకు కృషి చేయాలని 32వ వార్డు కార్పొరేటర్ డాక్టర్ కందుల నాగరాజు పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ ఏర్పాటు కోసం ప్రాణ త్యాగం చేసిన పొట్టి శ్రీరాములు సదా చిరస్మరణీయులన్నారు. 'అమరజీవి' జయంతి సందర్భంగా ఆదివారం ఆర్కే బీచ్ వద్ద ఉన్న పొట్టి శ్రీరాములు విగ్రహానికి పలువురు పూలమాలలు వేసి ఆయనకు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ.. ఆంధ్రులకు ప్రత్యేక రాష్ట్రం కోసం ప్రాణాలు సైతం లెక్క చేయకుండా పోరాడిన వ్యక్తి అని శ్రీరాములు అని కొనియాడారు. తన ఆత్మగౌరవం కోసం ఆ మహానుభావుడు చిత్రవధ అనుభవించి చనిపోతే తెలుగువారు ఎవరూ స్పందించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. మహాత్మా గాంధీ బోధించిన సత్యం, అహింస, హరిజనోద్ధరణ అనే ఆశయాల కోసం జీవితాంతం కృషి చేసిన మహనీయుడు పొట్టి శ్రీరాములు అని గుర్తు చేశారు. కార్యక్రమంలో కృష్ణ, వెంకట్, టి.అప్పారావు, కె.కేదారనాథ్, కె.బద్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.



పొట్టి శ్రీరాములుకు నివాళి అర్పిస్తున్న ఆర్య వైశ్య, సేవా సమాఖ్య ప్రతినిధులు


బీచ్‌రోడ్డు : అమరజీవికి నివాళులు అర్పిస్తున్న 32వ వార్డు కార్పొరేటర్ కందుల నాగరాజు

ఆరిలోవలో..

ఆరిలోవ (ఆంధ్రజ్యోతి) : భారత దేశంలో భాషా ప్రయుక్త రాష్ట్రాలు, ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం కోసం ఆమరణ నిరహార దీక్ష చేసి ప్రాణ త్యాగం చేసిన మహనీయుడు 'అమరజీవి' పొట్టి శ్రీరాములు అని ఆరిలోవ ఆర్య వైశ్య సమైక్యనాయకులు పేర్కొన్నారు. పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా ఆదివారం 12వ వార్డులో ఆయన చిత్రపటానికి సమైక్య నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆయన చేసిన ప్రాణ త్యాగం వల్లే దేశంలో భాషా ప్రయుక్త రాష్ట్రాలు ఏర్పడ్డాయని కొనియాడారు. కార్యక్రమంలో ఆరిలోవ చెందిన సత్యవరపు రెడ్డయ్య గుప్త, బి.సన్యాసిరావు,నాగేశ్వరరావు, వీరబాబు, సురేష్‌ల పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ 12వ వార్డు అధ్యక్షుడు గాడి సత్యం, 11 వ వార్డు అధ్యక్షుడు ముగడ రాజారావు తదితరులు పాల్గొన్నారు.

జైలులోని ఖైదీలకు సెల్‌ఫోన్లు అందించిన దంపతుల అరెస్టు

ఆరిలోవ, మార్చి16 (ఆంధ్రజ్యోతి) : కేంద్రకారగారంలో ఉన్న ఖైదీలకు సెల్ ఫోన్లు అందించారనే అభియోగం నిర్ధారణ కావడంతో గతంలోఈ కారాగారంలో ఫార్మాసిస్టుగా పనిచేసిన శ్రీనివాసరావుతో పాటు అతడి భార్య పుష్పలతను ఆదివారం ఆరిలోవ పోలీసులు అరెస్టు చేశారు. ఈ ఇద్దరిపై గత జనవరి 31న జైలర్ సుకుమార్ ఆరిలోవ పోలీసులకు ఫిర్యాదు చేశారు.

దీనిపై ఎస్ఐ కృష్ణ నేతృత్వంలో పోలీసులు దర్యాప్తు చేపట్టి శ్రీనివాసరావు, పుష్పలతలు నేరానికి పాల్పడినట్టు నిర్ధారించారు. ఈ నేపథ్యంలో శ్రీనివాసరావు, పుష్పలత దంపతులను ఆదివారం సాయంత్రం దారపాలెంవద్ద అరెస్ట్ చేసి కోర్టునకు తరలించినట్లు దర్యాప్తు అధికారి ఎస్ఐ కృష్ణ వెల్లడించారు.

కాగా, శ్రీనివాసరావు జైలులో శిక్ష అనుభవిస్తున్న నాగమల్లేశ్వరావు అనే ముద్దాయికి రెండు మొబైల్ ఫోన్లు అందించినట్టు తమ దర్యాప్తులో తేలిందని ఎస్ఐ కృష్ణ తెలిపారు. ఈ మేరకు శ్రీనివాసరావు, పుష్పలతను అరెస్ట్ చేసి కోర్టులో హాజరు పరిచినట్టు తెలిపారు.ప్రస్తుతానికి శ్రీనివాసరావు, ఆయన భార్య పుష్పలత శ్రీకాకుళం జిల్లాలోని జలుమూరు పీహెచ్‌సీలో విధులు నిర్వహిస్తున్నారు.

సత్యసాయి సేవాదళ్ శిక్షణ శిబిరం


ప్రసంగిస్తున్న రాష్ట్ర సేవాదళ్ జాయింట్ కో ఆర్డినేటర్ విశ్వనాథరెడ్డి

ఎంవీపీ కాలనీ, మార్చి 16 (ఆంధ్రజ్యోతి) : శ్రీ సత్యసాయి బాబా శత జయంతి ఉత్సవాల సందర్భంగా ఎంవీపీ కాలనీలోని సత్యసాయి ప్రేమ సదన్ మందిర్‌లో సేవాదళ్ సభ్యులకు శిక్షణ శిబిరం నిర్వహించారు. సత్యసాయి పతాకావిష్కరణ, అనంతరం ఓంకారం, వేదం, నామ సంకీర్తనలు నిర్వహించారు. గ్రామ సేవలు, వైద్య సేవలు, ప్రశాంతి నిలయం సేవలు, మహిళల పాత్ర, బ్లడ్ డొనేషన్, రాష్ట్ర సత్యసాయి సేవాదళ్ జాయింట్ కోఆర్డినేటర్లు సి.విశ్వనాథరెడ్డి, కె స్నేహలత వివరించారు. సత్యసాయి మార్గంలో ఆధ్యాత్మిక సేవా సాధన అనే అంశంపై కో-ఆర్డినేటర్ కొమరగిరి శ్యాంప్రసాద్ మాట్లాడారు. శిక్షణార్థులకు సత్యసాయి వీడియో ప్రసంగాన్ని ప్రదర్శించారు. విశాఖ జిల్లా అధ్యక్షులు పి ఆర్ ఎస్ ఎన్ నాయుడు, పూర్వ అధ్యక్షులు వి ఆర్ నాగేశ్వరరావు, వివిధ విభాగాల ప్రతినిధులు ఆర్ ఎ నాయుడు, ఈశ్వరి, డివివిఎస్ రాజు తదితరులు పాల్గొన్నారు.

సమాన పనికి సమాన వేతనం వర్తింపచేయాలి

» ప్రభుత్వానికి ఏపీ జేఏసీ చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు సూచన



సమావేశంలో మాట్లాడుతున్న ఏపీ జేఏసీ చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు

సీతంపేట, మార్చి 16 (ఆంధ్రజ్యోతి): సమగ్ర శిక్ష ద్వారా 2013 నుంచి ఆర్ట్ వర్క్ పీఈటీ ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న వారిని క్రమబద్ధీకరించాలని, సాధ్యం కాకుంటే కనీసం సమాన పనికి సమాన వేతనం వర్తింపచేయాలని ఏపీ జేఏసీ చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని కోరారు. ద్వారకానగర్‌లోని పౌరగ్రంథాలయంలో ఆంధ్రప్రదేశ్ వర్క్ ఆర్ట్ పీఈటీ ఇన్‌స్ట్రక్టర్స్ యూనియన్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విశాఖ ఉమ్మడి జిల్లా ప్రాంతీయ సదస్సు ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన బొప్పరాజు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రాష్ట్రంలో ఉపాధ్యాయులుగా 5,800 మంది, కాంట్రాక్ట్ పద్ధతిలో 460 మంది పనిచేస్తున్నారని పేర్కొన్నారు. తక్షణమే మినిమమ్ టైమ్ స్కేల్ వర్తింపచేయాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయుల బోధనకు తగిన విధంగా సిలబస్ లేకపోవడం, ఇతర పనులు ఎక్కువగా చేయాల్సిన పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. ఫలితంగా విద్యార్థులకు నాణ్యమైన బోధన అందించలేకపోతున్నామని తెలిపారు. గతంలో జారీ చేసిన ఉత్తర్వు ప్రకారం ఈఎస్ఐ, ఈపీఎఫ్ ప్రయోజనాలు తక్షణమే అమలు చేయాలని బొప్పరాజు డిమాండ్ చేశారు. ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వం సానుకూలంగా పరిశీలించి న్యాయం చేయాలని కోరారు. మధ్యాహ్నం జరిగిన ప్రాంతీయ సదస్సులో ఇటీవల ఉత్తరాంధ్ర ఎమ్మెల్సీగా ఎన్నికైన గాదె శ్రీనివాసులు నాయుడు మాట్లాడుతూ ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏపీ జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు పలిశెట్టి దామోదర్‌రావు, వివిధ సంఘాల ప్రతినిధులు శివకుమారి రెడ్డి, రవిచంద్, ఎస్. నాగేశ్వరరెడ్డి, ఎస్.ఎ. త్రినాథరావు, కె.ఎన్.రావు, బాగవతుల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

భోగాపురం ఎయిర్‌పోర్టుకు త్వరగా చేరుకునేలా ప్రణాళికలు రూపొందించాలి


వీఎంఆర్డీఏ అధికారులతో నిర్వహించిన సమీక్షాసమావేశంలో భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, వీఎంఆర్డీఏ చైర్‌పర్సన్ ఎంవీ ప్రణవ్ గోపాల్

విశాఖపట్నం, మార్చి 16(ఆంధ్రజ్యోతి): నగరం నుంచి భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయానికి సులభతరం, త్వరితగతిన చేరుకునే విధంగా తగిన చర్యలు చేపట్టాలని, అందుకు అవసరమైన ప్రణాళికలు రూపొందించాలనా వీఎంఆర్డీఏ అధికారులను భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు సూచించారు. వీఎంఆర్డీఏ చైర్‌పర్సన్ ఎంవీ ప్రణవ్ గోపాల్, సంస్థ ముఖ్య అధికారులతో తన స్వగృహంలో ఆదివారం నిర్వహించిన సమీక్షా సమావేశంలో గంటా శ్రీనివాసరావు మాట్లాడుతూ భీమిలి నియోజకవర్గం మీదుగా భోగాపురం వెళ్లే ప్రతిపాదిత బృహత్తర ప్రణాళికా రహదారులను తీర్చిదిద్దాలని అధికారులను కోరారు. దీనివల్ల జాతీయ రహదారిపై వాహన ఒత్తిడి తగ్గుతుందన్నారు. ఈ సమావేశంలో ఈవీఎంఆర్డీఏ సంయుక్త కమిషనర్ రమేష్, ప్రధాన అర్బన్ ప్లానర్ శిల్ప, పర్యవేక్షక ఇంజినీర్ బలరామరాజు, ప్లానింగ్ అధికారి మౌనిక, తదితరులు పాల్గొన్నారు.

హెల్త్ ఎరీనాలో దుప్పి కూన మృతి



ఎంవీపీ కాలనీ, మార్చి 16 (ఆంధ్రజ్యోతి) : వుడా హెల్త్ ఎరీనాలో దుప్పి కూన ఒకటి మృతి చెందింది. అప్పుఘర్ నుంచి హనుమంతువాక వరకూ కైలాసగిరి కొండవాలు ప్రాంతంలో ఆదివారం ఉదయం దుప్పి కళేబరం కనిపించడంతో స్థానికులు అటవీ అధికారులకు సమాచారం అందించారు. సుమారు ఏడాది వయసున్న ఈ జింక జంతువుల దాడిలో మృతి చెంది ఉండవచ్చని భావిస్తున్నారు. కుక్కలు ఈ ప్రాంతంలో ఎక్కువగా సంచరిస్తుంటాయి. దారి తప్పి ఇటు వచ్చిన జింకపై కుక్కలు దాడి చేసి ఉండవచ్చని, పాదచారులు రావడంతో కుక్కలు పారిపోయి ఉండవచ్చని భావిస్తున్నారు. అటవీ సిబ్బంది దుప్పి కళేబరాన్ని స్వాధీనం చేసుకున్నారు.

నడకతో ఆరోగ్యం

» ఎల్వీ ప్రసాద్ నేత్ర వైద్య శాల వైద్యుడు సాయి యశ్వంత్
» బీచ్‌రోడ్డులో గ్లకోమాపై అవగాహన ర్యాలీ

బీచ్ రోడ్డు, మార్చి 16 (ఆంధ్రజ్యోతి) : నడకతోనే ప్రతి ఒక్కరికీ ఆరోగ్యం చేకూరుతుందని ఎల్వీ ప్రసాద్ నేత్ర వైద్య శాల వైద్యుడు సాయి యశ్వంత్ పేర్కొన్నారు. ఆదివారం ఆర్కే బీచ్ వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. గ్లకోమాను తొలి దశలో గుర్తించడానికి, దానిని మెరుగైన చికిత్స అందించడం ద్వారా అంధత్వాన్ని నివారించడానికి ప్రతి ఒక్కరూ క్రమం తప్పకుండా నేత్ర వైద్య పరీక్షలు చేయించుకోవాలని అన్నారు. నీటి కాసుల వల్ల నిరాశ ,చెందవద్దని, నీటి కాసులు అకస్మాత్తుగా రావచ్చని చెప్పారు. భారత జనాభాలో గ్లకోమా వ్యాధి బారిన ఎక్కువ పడుతున్నారన్నారు. సుమారు 11 లక్షల మంది గ్లకోమా కారణంగా అంధులయ్యారన్నారు. గ్లకోమా కుటుంబ చరిత్ర ఉన్నవారికి గ్లకోమా వచ్చే ప్రమాదం ఉందని తెలిపారు. ఎక్కువగా 40 ఏళ్ల వయస్సు ఉన్న వారికి ప్రతి 2 నుంచి 4 సంవత్సరాలకు ఒకసారి నేత్ర వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. 60 ఏళ్లు పైబడిన వారికి ఈ వ్యాధి వచ్చే ప్రమాదం అధికంగా ఉందన్నారు. గ్లకోమా వ్యాధి రోగులు సాధారణంగా నేత్రాలకు చుక్కల మందును వాడవలసి ఉంటుందన్నారు. చూపును కాపాడుకోవడంతో కంటి మందు చుక్కలను క్రమబద్ధంగా వాడటం అత్యంత ముఖ్య కారణమన్నారు. ఈ సందర్భంగా ఆర్కే బీచ్ నుంచి వైఎంసీఏ కూడలి వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎల్వీ ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థకు చెందిన వైద్యులు శివాని కొడాలి, వీరేందర్ సత్య దేవా తదితరులు పాల్గొన్నారు.


ర్యాలీలో పాల్గొన్న యువతీయువకులు





తాటిపూడిలో 200 ఎకరాల్లో భూమాత సరికొత్త వెంచర్



భూమాతాస్ ఎస్వీఎల్ స్వప్నలోక్ బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న మేనేజింగ్ డైరెక్టర్ తాళ్లూరి పూర్ణచంద్రరావు, ఎస్‌వీఎన్ గ్రూప్‌చైర్మన్ శ్రీనివాస్ తదితరులు

సాగర్‌నగర్, మార్చి 16 (ఆంధ్రజ్యోతి) : భూమాత గ్రూప్, ఎస్‌వీఎన్ గ్రూప్ సంయుక్తంగా తాటిపూడిలో 200 ఎకరాల్లో వేసిన ప్రతిష్టాత్మకమైన నూతన వెంచర్ భూమాతాస్ ఎస్‌వీఎన్ స్వప్నలోక్ బ్రోచర్‌ను రుషికొండ సాయిప్రియా రిసార్ట్స్‌లో ఆదివారం రాత్రి విడుదల చేశారు. ఈ సందర్భంగా భూమాత మేనేజింగ్ డైరెక్టర్ తాళ్ళూరి పూర్ణచంద్రరావు, ఎస్‌వీఎన్‌గ్రూప్ చైర్మన్ శ్రీనివాసు మాట్లాడుతూ ఈ వెంచర్ విజయనగరం జిల్లా తాటిపూడి వద్ద సుమారు 200 ఎకరాలలో 5 విడతలలో 1650 ప్లాట్స్ వుడా వారి అనుమతులతో అందరికీ అందుబాటు ధరలతో విడుదల చేశామన్నారు. ఈ వెంచర్ ఇంతవరకు రియల్ ఎస్టేట్ చరిత్రలో ఎవ్వరూ ఇవ్వని సౌకర్యాలు, క్లబ్‌హౌస్, ఈత కొలను సదుపాయాలు ఉన్నట్లు వెల్లడించారు. ఈ వెంచర్ పూర్తిగా ఒక థీమ్డ్ ప్రీమియం రెసిడెన్షియల్ మెగా ప్రాజెక్ట్‌గాను కస్టమర్లకు విశ్రాంతి, వినోదం ఇచ్చే భారీ రెసిడెన్షియల్ ప్రాజెక్ట్‌గా అభివృద్ధి పరుస్తున్నట్లు తెలిపారు. ఇటువంటి ప్రాజెక్ట్ ఆంధ్రప్రదేశ్‌లో మొదటిదన్నారు. ఈ వెంచర్‌లో ప్రతిష్టాత్మకంగా ప్రపంచంలో సెవెన్ వండర్స్ తాళూరు కళాకృతులు కస్టమర్స్ సందర్శన కోసం రిసార్ట్ సౌకర్యాలతో పెట్టడం వలన ఈ స్వప్నలోక్ ప్రాజెక్ట్‌కు విశేష ఆదరణ వస్తుందని వారు పేర్కొన్నారు. వెంచర్ సమీపంలో ప్రభుత్వం ఇప్పటికే తాటిపూడి రిజర్వాయర్‌ను టూరిజం స్పాట్‌గా చేయదలచి బోటుషికార్ నిర్వహిస్తోందన్నారు. త్వరలో 200 ఎకరాల్లో హెలికాప్టర్ ద్వారా హెలీటూరిజం ప్రారంభించడానికి సన్నాహాలు జరుగుతున్నాయన్నారు. వెంచర్‌కు సమీపంలో 500 ఎకరాల్లో జిందాల్ కంపెనీ టూరిజం స్పాట్‌గా చేయడానికి రాష్ట్రప్రభుత్వంతో సంప్రదింపులు జరుపుతోందన్నారు. ఈ వెంచర్ సమీపంలో 4 వరుసల్లో హైవే పనులు త్వరలో ప్రారంభం కానున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమానికి సుమారు 1500 మంది మార్కెటింగ్ సభ్యులు విచ్చేశారు. డైరెక్టర్ తాళ్ళూరి శివాజి, కిరణ్ శంకర్, గోపాల్, కార్తీక్, కౌశిక్, సాయిప్రియా రిసార్ట్స్ ఎండీ డీఆర్‌కే ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఆచార్యులు మలయవాసినికి సాహిత్య కళాభారతి ప్రదానం


ఆచార్య మలయవాసినికి దంపతులకు సత్కరిస్తున్న దృశ్యం

మద్దిలపాలెం, మార్చి16 (ఆంధ్రజ్యోతి) : పిఠాపురంకాలనీలో కళాభారతిలో ఆదివారం కళాభారతి నిర్వాహకులు ఆచార్యులు మలయవాసినికి సాహిత్య కళాభారతి బిరుదును ప్రదానం చేసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమానికిముఖ్య అతిథిగా విచ్చేసిన శ్రీమాన్ శలాక రఘునాథశర్మ మాట్లాడుతూ శ్రీమద్రామాయాణాన్ని పోషన పట్టిన మలయవాసినికి ఈ బిరుదు ప్రదానం చేయడం సముచితం, సంతోషదాయకమన్నారు.

ఆమె రచనల్లో రామాయణాన్ని అమోఘంగా వివరించారన్నారు. మరెన్నో సాహిత్య రచనలు చేసి ఎందరో రచయితలకు ఆదర్శంగా నిలిచారన్నారు. అనంతరం 'మన రాముడు' పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కళాభారతి అధ్యక్షుడు మంతెన సత్యనారాయణ, కార్యదర్శి రాంబాబు, పిళ్లా వెంకటరమణమూర్తి, పేరి రవికుమార్ తదితరులు పాలొన్నారు.

భీమిలి ఎమ్మెల్యే గంటాను కలిసిన స్టార్ డైరెక్టర్ అనిల్ రావిపూడి

విశాఖపట్నం, మార్చి 16 (ఆంధ్రజ్యోతి) : భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావును ఎంవీపీ కాలనీలోని ఆయన స్వగృహంలో స్టార్ డెరెక్టర్ అనిల్ రావిపూడి బృందం ఆదివారం కలిశారు. ప్రస్తుత సినీమాల గురించి, మెగాస్టార్ చిరంజీవితో తాను తెరకెక్కించనున్న సినిమా గురించి కొద్దిసేపు మాట్లాడుకున్నారు. కొత్త చిత్రం తెరకెక్కించే ముందు ఆ కథతో వచ్చి సింహాచలం శ్రీవరాహలక్ష్మీ నృసింహస్వామి ఆశీర్వాదం తీసుకోవడం అనిల్‌కు సెంటిమెంట్. ఆదివారం ఉదయం సింహాచలం అప్పన్నను దర్శించుకున్న అనంతరం తన శ్రేయోభిలాషి గంటా శ్రీనివాసరావును కలిశారు. మెగాస్టార్ చిరంజీవిని కొత్తకోణంలో వినోదాత్మకంగా చూపించే ప్రయత్నం చేయనున్నట్లు ఈ సందర్భంగా అనిల్ పేర్కొన్నారు. చిరంజీవి సినిమాల్లో పాటలకు అత్యంత ప్రాధానం ఉంటుందని, కొత్త సినిమాలో కూడా అదే ట్రెండ్ ఉంటుందని పేర్కొన్నారు. స్టార్‌సింగర్, మ్యూజిక్ డైరెక్టర్ రమణ గోగులతో పాటపాడించే ఆలోచన ఉందని చెప్పారు. వచ్చే నెలలో షూటింగ్ ప్రారంభించి వచ్చే సంక్రాంతికి సినిమా విడుదల చేయాలని భావిస్తున్నట్లు వివరించారు. రావిపూడి తాజా చిత్రం సంక్రాంతికి వస్తున్నాం విజయవంతమైన సందర్భంగా గంటా శ్రీనివాసరావుతో పాటు గంటా రవితేజ ను అభినందించారు.


గంటాను కలిసిన స్టార్ డైరెక్టర్ అనిల్ రావిపూడి

కత్తితో దాడి చేసి పరారీ... వ్యక్తికి తీవ్రగాయాలు

సీతంపేట, మార్చి 16 (ఆంధ్రజ్యోతి): ద్వారకా పోలీసు స్టేషన్ పరిధిలోని ఒక డార్మెటరీలో ఉంటున్న వ్యక్తిపై అక్కడే ఉంటున్న మరో వ్యక్తి కత్తితో దాడి చేసి గాయపరిచాడు. నిందితుడు పారిపోయాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కైలాసపురంలోని సూరిబాబునగర్‌లో నివాసం ఉంటున్న ఉమ్మిడి రాజేష్ స్విగ్గీలో డెలివరీ బాయ్‌గా పనిచేస్తున్నాడు. ఈ క్రమంలో రాత్రి ఆలస్యం అవుతుండటంతో ఆర్టీసీ కాంప్లెక్స్ ఎదురుగా గల లలిత జ్యోతి డార్మెటరీలో ఉండిపోయేవాడు. రాజేష్‌కు అక్కడ ప్రసాద్ అనే వ్యక్తితో పరిచయం ఏర్పడింది. రాజేష్ స్నేహితులైన ఆకాష్, సాయిలు 14న రాత్రి సాయిరామ్ రెసిడెన్సీలో ఉన్నామని, తమతో కలిసి పార్టీకి రావాలని పిలిచారు. దీంతో రాజేష్ అక్కడికి వెళ్లాడు. కొద్ది సేపటి తరువాత అక్కడికి ప్రసాద్ చేరుకున్నాడు. వీరు పార్టీ ముగించుకొని వచ్చినప్పుడు రాజేష్ మొబైల్ కనిపించలేదు. దీంతో అందరినీ వాకబు చేసేసరికి ప్రసాద్ మొబైల్ ఫోను తీసుకొని పారిపోయి రోడ్డుపై విసిరేశాడు. రాజేష్ కోపంతో ప్రసాద్ చెంపపై కొట్టాడు. వారి మధ్య వివాదం జరుగుతున్న నేపథ్యంలో ప్రసాద్ తన జేబులో నుంచి కత్తి తీసి రాజేష్ మీదకు దాడికి ప్రయత్నించాడు. రాజేష్ తప్పించుకొని వెళ్లిపోయాడు. శనివారం అర్ధ రాత్రి దాటాక రాజేష్ డార్మెటరీకి వెళ్లాడు. లోనికి ప్రవేశించిన రాజేష్‌పై ఒక్కసారిగా ప్రసాద్ కత్తితో దాడి చేశాడు. రాజేష్ కుడివైపు ఛాతిపై, పొట్ట కింది ప్రాంతం, వీపు, చేతి వేలిపై పొడిచి గాయపరిచాడు. దీంతో రాజేష్ ద్వారకా పోలీసులకు ఆదివారం ఫిర్యాదు చేశాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు సీఐ రమణ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

సినిమా గైడ్

● కోర్ట్ : సంగం, శ్రీ వెంకటేశ్వర-1, గోకుల్, శ్రీలక్ష్మీనరసింహ-2 (104 ఏరియా), నరసింహ (గోపాలపట్నం), మోహిని (గాజువాక), లిఖిత (శ్రీహరిపురం), నటరాజ్-1 (పెందుర్తి),
● దిల్‌రుబా : జగదాంబ, శ్రీకన్య, శ్రీరామా, గోకుల్, ఊర్వశి (కంచరపాలెం), సౌజన్య (గోపాలపట్నం), శ్రీకన్య (గాజువాక), అన్నపూర్ణ (కూర్మన్నపాలెం),
● శబ్దం : సంగం, శారద, కిన్నెర,
● మజాకా : రమాదేవి, శ్రీరామా, కామేశ్వరి, మౌర్య (గోపాలపట్నం),
● డ్రాగన్ : జగదాంబ, శ్రీలక్ష్మీనరసింహ-1 (104 ఏరియా), సుకన్య (గోపాలపట్నం),
● తండేల్ : శ్రీవెంకటేశ్వర, శ్రీలీలామహల్, అరుణ (పెదగంట్యాడ)
● సంక్రాంతికి వస్తున్నాం : మెలోడి, జగదాంబ, కాంతి, శ్రీనరసింహ (గోపాలపట్నం), తాతా, రాములమ్మ (తగరపువలస)
● డాకు మహారాజ్ : శరత్, మోహిని కాంప్లెక్స్, శ్రీకన్య హెవెన్ (గాజువాక), గణేష్, సప్తగిరి (తగరపువలస)
● గేమ్ ఛేంజర్ : మెలోడి, కామేశ్వరి, కన్యకాంప్లెక్స్, మోహిని కాంప్లెక్స్ (గాజువాక), సీతారామయ్య (పరవాడ), నటరాజ్-2 (పెందుర్తి) రాములమ్మ (తగరపువలస)

రైతు బజార్‌లో ధరలు (కిలో)

ఉల్లిపాయలు 23, టమాటా 15, వంకాయలు (తెలుపు)40, వంకాయలు (నలుపు) 40, బెండకాయలు 40, పచ్చిమిర్చి 28, కాకరకాయలు 42, బీరకాయలు 54, ఆనపకాయ 20, కాలీఫ్లవర్ 20, క్యాబేజి 12, క్యారెట్ 27 దొండకాయలు 38, బంగాళ దుంపలు 16, అరటికాయ (పె)8, మునక్కాడలు (కిలో) 50, అల్లం (పాతది)50, బరబాటి 38, ముల్లంగి 22, నిమ్మకాయలు (కిలో) 100, బద్దచిక్కుడు 48, దోసకాయలు 28, వెల్లుల్లి (పెద్దవి) 100, కొబ్బరికాయ (పెద్దది) 25, బీన్స్ (పెన్సిల్) 52, కీరదోస 26, కాప్సికమ్ 40, పొట్లకాయ (పెద్దది) 28, చేమదుంపలు 40 చిలగడ దుంపలు 40, కంద 64, దేముడు చిక్కుడు 64, గోరు చిక్కుడు 38, కూర పెండలం 26, బ్రకోలి 45 , నూల్‌కోల్ 30, పనసపొట్టు 200, కొండఉసిరి 100, కరివేపాకు (కిలో) 60, కొత్తిమీర (పెద్దకట్ట) 15, పుదీన (కట్ట) 3, చుక్కకూర (కట్ట) 3, పాల కూర (కట్ట) 3, తోటకూర (కట్ట) 3, మామిడికాయలు 90, బూడిద గుమ్మడికాయ 30, కర్ర పెండలం 22,మామిడి అల్లం 64, బొప్పాయి 42, జామకాయలు (కిలో) 60.

కోడిగుడ్లు (నెక్) (వంద - రూ.లలో)	
విశాఖపట్నం	405
విజయనగరం	409
శ్రీకాకుళం	409

చికెన్ ధరలు	
బ్యాగ్	
రైతు ధర	75
లైవ్ ధర	95
విత్ స్కిన్	160
స్కిన్‌లెస్	170